VISALA ANDHRA, VIJAYAWADA Phone No. 376

వియత్‌మిన్ సేనల కొత్తదాడి ప్రారంభం

డీన్‌బీన్‌ఫూ నగరం ఫ్రెంచివారు అధీనంలో నేరోజు...

పారిస్, మే 2

డీన్‌బీన్‌ఫూపై వియత్‌మిన్ కొత్తదాడి ప్రారంభించినట్లు ఫ్రెంచి వార్తాసంస్థ హవాస్ తెలియజేస్తుంది. డీన్‌బీన్‌ఫూ గతిని అటోళ్లో ఈ దాడి నిర్ణయించగలదని అనుకొంటున్నారు.

ఏడు వారాలక్రితం అకస్మాత్తుగా ఈ దాడి ప్రారంభమయిందని అనుకొంటున్నారు.

విశాలాంధ్ర

సంపుటి 3 ★ విజయవాడ: సోమవారం; మే 3; 1954 ★ సంచిక 28

చుప్పల్, మాలెంకోవ్, ఐసన్‌హోవర్లు

హైడ్రోజన్ బాంబు నిషేధపర్చలకై సమావేశమవ్వాలి

లండన్, ఏప్రిల్ 30

హైడ్రోజన్ బాంబు నిషేధసమస్యను చర్చించే నిమిత్తమూ ఆసియా భద్రతకు సంబంధించి ఒప్పందాలు చేయడానికి చర్చిల్, మాలంకోవ్, ఐసన్‌హోవర్లు సమావేశం ఏర్పాటు చేయాలని లోకమంతా శాంతికాముకులు సేకరించేటంగుర్తై లండన్‌లో ఇరవై మంది ఏర్పడింది. బాంబులు వేసి సమావేశం ముగిసే లోపున ఈ కమిటీ కోటి వీధిని లక్షల సంతకాలను సేకరించనిలదని ఆశిస్తున్నారు.

ప్రపంచ మంతటా బ్రహ్మాండమైన మేదినోత్సవ ప్రదర్శనాలు

మాస్కో రెడ్ స్క్వేర్‌లో 20 లక్షల కార్మికులతో ఊరేగింపు; ఎర్ర సైనికుల విన్యాసాలు

వివిధదేశ రాజధానులలో ఉత్సవాలు

మే, 1

నేడు మాస్కోలో మే దినోత్సవం అత్యంత ఉత్సాహంతో జరిగింది. 20 లక్షలమంది కార్మికులు, 15 వేలమంది సైనికులు రెడ్ స్క్వేర్‌లో ఊరేగింపు జరిపారు. లెనిన్ స్టాలిన్‌ల చిత్రాలతో, కొత్తభూమిని సాగులోకి తీసుకువస్తామనీ ప్రజావసర వస్తువుల ఉత్పత్తిని పెంపొందించుతామనే నినాదాలతో, రంగు రంగు జెండాలతో, ఆడుతూ పాడుతూ సోవియట్ ప్రజలు రెడ్ స్క్వేర్‌లో ప్రదర్శనం సాగించారు. కొత్తరకం జెట్ విమానాలతో సైనిక విన్యాసాలు జరిగాయి. ప్రపంచమంతటాకూడా మేదినోత్సవం బ్రహ్మాండంగా జరిగింది. టోకియోలో నేడు రెండుం బాతిక లక్షలు ప్రజలు మే దినం జరిపారు.

మేదినోత్సవ సైనిక ప్రదర్శనోత్సవ సందర్భంలో ఒక పెద్ద జెట్ బాంబర్, కొత్తరకపు ట్విన్ జెట్ ఫైటర్ విమానాల పదమూడూ నేడు తొలిసారిగా ఇక్కడ ప్రత్యక్షమైనాయి.

సోవియట్ ప్రధాని మాలెంకోవ్ ఇతర నాయకులూ లెనిన్-స్టాలిన్‌ల సమాధినుండి ఈ విమానాల ప్రదర్శనను పరిశీలించారు. తర్వాత కార్మికులు సైనికులు నాల్గు గంటలసేపు కవాతు చేశారు.

లెనిన్, స్టాలిన్ తదితర నాయకుల చిత్రపటాలను, జెండాలను పుచ్చుకొని మండు టెండలో రెడ్ స్క్వేర్‌గుండా 20 లక్షల కార్మికులు ఊరేగింపు కొనసాగించారు. యువతులు నృత్యం చేసుకొంటూ ప్రక్క వీధులలోనుంచి ఊరేగింపులో కలిశారు. జానపద గేయాలను యువకులు పాడారు.

సైనిక విన్యాసాలు 28 నిమిషాలపాటు జరిగాయి. నవంబర్ వార్షికోత్సవ సమయంలో 20 నిమిషాలపాటు సైనిక విన్యాసాలు జరిగాయి. క్రిందటిసారి స్టాలిన్ సైనిక విన్యాసాలను చూచినపుడు 50 నిమిషాలపాటు సైనిక విన్యాసాలు జరిగాయట.

15 వేలమంది సైనికులు రెడ్ స్క్వేర్‌లో ప్రదర్శనంచేస్తుండగా, సైనిక వాహకశకటాలు, ఫిరంగి వాహకశకటాలూ, మోర్టార్లు రణనాదధ్వని చేశాయి. మైనస్ నిర్మాలాకాశంలో విమానాలు గర్జించాయి.

క్రెమ్లిన్ సువర్ణ శిఖరాలు సూర్యకిరణాలలో మిలమిలలాడుతూ వుండగా రెడ్ స్క్వేర్‌ను రంగురంగుల జెండాలు, లెనిన్ స్టాలిన్‌ల పెద్ద పతకాలతో అలంకరించారు.

కొత్తభూమిని సాగులోకి తేవాలనీ, ప్రజావసర వస్తువుల ఉత్పత్తిని పెంపొందించాలనే నినాదాలతో కార్మికుల ప్రదర్శనం జరిగింది.

బ్రిటన్, అమెరికా రాయబారులు కుటుంబసమేతంగా ఈ ప్రదర్శనలను చూచారు.

"మరో యుద్ధాన్ని రాకుండా చూడాలి"

సోవియట్ రక్షణ మంత్రి బుల్గానిన్ ఈ సందర్భంలో మాట్లాడుతూ ఇలా అన్నాడు.

"మరోయుద్ధం సంభవించకుండా చేయడం, అన్ని దేశాలతో మామూలు సంబంధాలు ఉండేటట్లు చూడడం, సోవియట్ ప్రధాన కర్తవ్యం."

సోవియట్ ప్రధాని మాలెంకోవ్ తదితర కమ్యూనిస్టు నాయకులు లెనిన్-స్టాలిన్‌ల సమాధివద్ద వేదికకెక్కగానే ప్రజలు విపరీతంగా హర్షధ్వానాలు చేశారు.

మార్షల్ బుల్గానిన్ వేదికను ఎక్కేముందు పదినిమిషాలు సైనిక ప్రదర్శనలు చూసి వచ్చాడు. బుల్గానిన్‌ను చూడగానే ప్రజలు పెద్దగా విజయధ్వానాలు చేశారు. తప్పెట్లు తాళాలతో పెద్ద కోలాహలం చేశారు.

మార్షల్ బుల్గానిన్ ఇంకా ఇలా ఉపన్యసించాడు.

"మరో యుద్ధాన్ని రానీయకుండా చేయడం, అన్ని దేశాలతో మామూలు సంబంధాలు లేర్పరచుకోడం సోవియటు ప్రభుత్వ పవిత్ర కర్తవ్యాలలో ఒకటి.

"సోవియటు ప్రభుత్వాన్ని అనుసరించడానికి మన ప్రజలు నేడు మరింత సన్నిహితంగా వున్నారు. ఉత్పత్తిలో ఎక్కువ విజయాలను సాధించిన సోవియటు ప్రజలు నేడు మే దినోత్సవం జరుపుకొంటున్నారు. సోవియటు ప్రభుత్వమూ, కమ్యూనిస్టుపార్టీ, సోవియటు ఆర్థిక సంపద పెంపుదలను కొనసాగించుకూనే వున్నాయి."

"మన దేశ రక్షణకు భంగం కల్గకుండా చూడాలనీ, మన సాయుధ సేనలను సమగ్రంగా పటిష్టం చేయాలనీ లెనిన్, స్టాలిన్‌లు చెప్పిన వాక్యాలను మనం గుర్తుపెట్టుకోవాలి.

"ఇప్పుడు మన సేనలకు అధునాతన ఆయుధాలున్నాయి. శాంతి రక్షణకు మనసేనలు ముఖ్యమైన కంచుకోట. తమ మాతృదేశాన్ని రక్షించడానికి వారు సదాసిద్ధంగా వున్నారు."

బ్రిటన్, ఫ్రాన్సు, ఇటలీ, కెనడా, డెన్మార్క్, ఫిన్లాండ్‌లనుండి వచ్చిన ప్రతినిధులు ఈ ప్రదర్శనోత్సవాలను చూశారు.

లెనిన్‌గ్రాడ్‌లోని పుటిలాఫ్ కర్మాగారంనుండివచ్చిన కార్మికులు, రాకెట్ ఫిరంగులను మొట్టమొదటిసారిగా ఈ ప్రదర్శనోత్సవంలో ఉపయోగించారు. ఇదివరలోశత్రువుల బాటరీలు మాత్రము ఉపయోగించేవారు.

వివిధ రాజధానుల్లో మే దినోత్సవాలు

లండన్, మే 1

నేడు ప్రపంచమంతటా మే దినోత్సవం అత్యంత ఉత్సాహంగా జరిగింది. వీధులలో ఆటలతో పాటలతో, జండాలతో ఉత్సవాలు జరిగాయి.

కమ్యూనిస్టు దేశాలలోని ముఖ్య పట్టణాలలో సైనిక ప్రదర్శనాలు జరిగాయి.

టోకియో, సియోల్, రోమ్, బ్రసెల్స్, వియన్నా, హాంకాంగ్‌లలో మే దినోత్సవం జరిగినట్లు రాయిటర్ విలేఖరివార్త.

పశ్చిమ జర్మనీలో లాఠీచార్జీ

బాన్ బెర్లిన్‌లో అనేక ప్రదర్శనలు జరిగాయి. అమెరికా అధీన జర్మన్ ప్రాంతంలో పోలీసులు ప్రదర్శకులను లారీలలో చెదరగొట్టారు. 29 మందిని అరెస్టు చేశారు.

జపాన్‌లో రెండు లక్షల ప్రజల సమావేశం

టోకియోలో కార్మిక సంఘాల విస్తృతసమావేశం రెండు లక్షల 25 వేల మంది మే దినోత్సవం జరిపారు. 25 వేల మంది పోలీసులు కాపలాగా నిలబడ్డారు. సభ జయప్రదంగా జరిగింది. ఉపాను మంత్రివర్గం రాజీనామా ఈయాలని, అటంబాంబు హైడ్రోజన్ బాంబుల ప్రయోగాలను ఆపవలసిందని ఈ సభలో కోరారు.

యుగోస్లావియా రాజధాని బెల్‌గ్రేడ్‌లో సైనిక ప్రదర్శన కష్టంగా జరిగింది. అమెరికా జెట్ విమానాలు పైన ఎగిరాయి. అమెరికా, బ్రిటిష్, జర్మన్ ఆయుధాలను కూడా ధరించి సైనికులు కవాతు చేశారు.

మెక్సికోలో కమ్యూనిస్టు నాయకులను మే దినోత్సవానికి ముందుగానే అరెస్టు చేశారు.

1952 లో అధ్యక్ష పదవికి పోటీ చేసిన హెన్రీక్వెస్‌ను కూడా అరెస్టు చేశారు.

విశాఖ అభివృద్ధికి రుణం

విశాఖపట్నం, మే 1

విశాఖపట్నం అభివృద్ధికోసం 24 నేల 8 వందల రూపాయిల రుణం మంజూరు చేయవలసిందని ఆంధ్ర ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ విశాఖ మునిసిపల్ కౌన్సిలువారికి దరఖాస్తు పెట్టారు. ఈ దరఖాస్తు నేడు ఆంధ్ర గెజెటులో ప్రకటించబడింది.

చైనాకు భారత నిపుణుల పయనం

వరదలను అదుపులోకి తీసుకొనివచ్చే విధానాల పరిశీలనకు

న్యూఢిల్లీ, మే 1

చైనాలో వరదలను అదుపులోకి తెచ్చిన విధానాన్ని పరిశీలించి రమ్మనుకు భారత ప్రభుత్వం తరఫున ఒక నిపుణుల ప్రతినిధివర్గం చైనాకు మే రెండో తేదీన పయనమై వెడుతోంది.

ఈ ప్రతినిధి వర్గంలో కేంద్ర జల విద్యుత్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ కన్వార్ సెన్, కమిషన్ డైరక్టర్ శ్రీ కె. యల్. రావుగార్లున్నారు. ప్రతినిధివర్గం చైనాలో నాలుగు వారాల నుండి ఎనిమిది వారాల వరకూ అక్కడ పరిస్థితినిబట్టి ఉండవచ్చునని తెలుస్తోంది.

ప్రతినిధివర్గ సభ్యులు ముఖ్యంగా హువాయి, యాంగ్జుచ్, యల్లో నదుల వరదలను ప్రభుత్వం ఎలా అదుపులోకి తీసుకొని వచ్చిందీ పరిశీలించుతారు.

పన్నుల విచారణసంఘం మద్రాసులో తన విచారణను ముగించింది.

డల్లెస్-మాలొటోవ్‌ల సంప్రతింపులు

జెనీవా, మే 1

అమెరికా విదేశాంగమంత్రి డల్లస్ నేడు సోవియట్ విదేశాంగ మంత్రి మాలొటోవ్‌ను కలిసికొన్నాడు. ఇది బహుశా వారిద్దరి మధ్య ఈ సభలో ఆఖరి సమావేశం కావచ్చు.

డల్లస్ సోమవారం అమెరికా వెళ్లిపోతున్నాడు.

మాలొటోవ్‌తో డల్లస్ రెండు అంశాలను చర్చించినట్లు తెలుస్తోంది. ఒకటి, అణుశక్తివిషయమై ఐసెన్‌హోవర్ సూచనలు. రెండు, ఇండోచైనా, కొరియా సమస్యలు.

వీరిద్దరి మధ్య సంప్రతింపులు 55 నిమిషాలపాటు జరిగినట్లు తెలుస్తోంది.

మాలొటోవ్‌ను కలిసికొనేముందు డల్లస్, బ్రిటిష్ విదేశాంగమంత్రి ఈడన్‌తో 15 నిమిషాలపాటు సంప్రతించాడు. ఆ తర్వాత ఈడన్ ఫ్రెంచి విదేశాంగ మంత్రి బిడాను కలుసుకొన్నాడు. ఈడన్ టర్కీ ప్రతినిధులకు నేడు విందుచేశాడు.

కర్నూలు, మే 2

ఆంధ్ర ముఖ్య మంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశంగారు ఉదకమండలం నుంచి నిన్న నిక్కడకువచ్చారు. (వి.వి.)

వాల్తేరు సమావేశానికి ఆంధ్రమంత్రుల తయారీ

బంజరుభూముల పంపిణీ - కొత్త పన్నుల సమస్యపై మంత్రివర్గ చర్చలు

[విశాలాంధ్ర విలేఖరి]

కర్నూలు, మే 2

వాల్తేరులో జరగనున్న శాసనసభ సమావేశంలో ఏ యే బిల్లులు ప్రవేశపెట్టాలి అని ఎలా వుండాలి అన్న విషయాన్ని ఆలోచించడానికి రేపు ఆంధ్ర మంత్రివర్గం సమావేశం అవుతోంది.

బంజరుభూమి పంపిణీ సమస్యను ఆలోచించేందుకు ఏర్పడ్డ మంత్రివర్గ సంఘంవారు సమావేశంఅయి రాంపేరు భూముల సమస్యను చర్చించారు. వీరు తమప్రతిపాదనలను రేపు మంత్రివర్గసమావేశంలో పెడతారని తెలుస్తోంది. ఈ సమస్యపై రేపే ఒక నిర్ణయం జరగవచ్చునట.

ఈనాం రైతుల రక్షణ చట్టం

రాష్ట్రంలో ఈనాం రైతులరక్షణకు ఒక బిల్లును వాల్తేరు సమావేశంలో తాము ప్రవేశపెట్టమన్నట్లు మంత్రివర్గ ప్రతినిధి ఒకరు నేడు పత్రికల వారికి ఎరుక పరిచారు.

శిస్తు తగ్గింపు చట్టం ఈనాములకు వర్తించదు అని ఇటీవల హైకోర్టు చేసిన తీర్పు దృష్ట్యా ఈబిల్లు తయారు చేయబడుతుందని ఆయన చెప్పారు. ఈసమస్యను కూడా రేపు మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తారు.

అలాగే ప్రభుత్వం విధించనున్న కొత్త పన్నులను గురించికూడా మంత్రులంతా చర్చించి రేపే ఒక నిర్ణయానికి వస్తారని తెలుస్తోంది.

ఈ సమావేశంలోనే మద్యనిషేధ సమస్యపైన కూడా చర్చలు జరుగుతాయట. కాగా ఈ సమస్యపైన ఒక నిర్ణయానికి రాకడం ఇప్పుడు సాధ్యం కాదేమోనని అభిజ్ఞులంటున్నారు.

పొగాకు అమ్మకానికి ఏర్పాట్లు

రష్యా వగైరా విదేశాలలో మన పొగాకు అమ్మకానికిగల అవకాశాలను పరిశీలించేందుకు ఒక వాణిజ్య రాయబారాన్ని పంపాలన్న ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం అనుమతించిందని శ్రీ తిమ్మారెడ్డిగారు నేడు అధికారరీత్యా ప్రకటించారు.

ఈ రాయబారవర్గంలో ఒక ప్రభుత్వప్రతినిధినికూడా చేర్చాలని ఆంధ్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని ఆయన చెప్పారు.

ప్రస్తుతం పొగాకు ఎగుమతి సౌకర్యాలు తక్కువగా వుండడంవల్ల పొగాకును స్వదేశంలోనే వినియోగపర్చడానికి తగు ప్రణాళికలను గురించి ఆంధ్ర ప్రభుత్వం ఆలోచిస్తోన్నట్లు శ్రీ తిమ్మారెడ్డిగారు చెప్పారు. రేపు మంత్రివర్గ సమావేశంలో ఈ సమస్య పైన కూడా చర్చలు జరుగుతాయట.

భారత-చైనా దేశాల దృఢమైన మైత్రి

ఆసియా శాంతికి పెట్టనికోట

న్యూఢిల్లీ, మే 1

"ఇండియా, చైనాలు ఇరుగు పొరుగునున్న ఆసియాలోని రెండు మహత్తరమైన దేశాలు, భారత-చైనా ప్రజలు గాఢంగా శాంతిని వాంఛించుతున్నారు అందువలన ఈ ఉభయదేశాల మధ్య సంఘటిత భావం ఆసియాలోనూ, ప్రపంచంలోనూ, సుస్థిరశాంతి స్థాపనకు దోహదం కాగలదు." చైనా విదేశాంగవ్యవహారాల ఉపమంత్రి చాంగ్ హాన్ ఫూ టిబెట్ సమస్యపై ఏప్రిల్ 29 న పెకింగులో ఉభయదేశాల మధ్య బరిగిన ఒడంబడికపై సంతకంచేస్తూ పైవిధంగా అన్నట్లు నేడు అధికార వార్త ఇక్కడ విడుదల చేయబడింది.

ఈ కొత్త ఒడంబడిక ఫలితంగా భారత-చైనాల మధ్య వాణిజ్యవ్యాపారాలే గాక ఉభయదేశాల స్నేహభావం రోజు రోజుకు వృద్ధిపొందగలదని కూడా ఆయన అన్నారు.

భారతదేశ మంతటా మేదినోత్సవాలు

శ్రామిక జనవిముక్తికి శపథం తీసుకొంటూ వివిధపట్టణాల్లో సభలూ, ఊరేగింపులు

కలకత్తానగరంలో బస్సులు, రిక్షాలు అరుణపతాకాలతో అలంకరణ

న్యూఢిల్లీ, మే 1

భారతదేశమంతటా నేడు కార్మికులు ఊరేగింపులు, సభలద్వారా అత్యంత ఉత్సాహవంతంగా మే దినోత్సవాన్ని జరిపి శ్రామికజన విముక్తికి దీక్షను తీసుకొన్నారు. కార్మికులు ఉత్సవాల్లో పాల్గొనడానికి వీలుగా దేశంలోని అనేక పట్టణాల్లో ఫ్యాక్టరీలు, మిల్లులు, తదితర పారిశ్రామిక సంస్థలు నేడు మూసివేయబడినాయి.

బొంబాయిలో కమ్యూనిస్టు, ప్రజాసోషలిస్టుపార్టీ నాయకత్వానగల రెడ్ యూనియన్ సంస్థలు నగరమంతటా పూరేగింపులు జరిపాయి.

భారత రాజధాని న్యూఢిల్లీలో అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు హింద్ మజదూర్ సంఘాలు ఏర్పాటు చేసిన ఊరేగింపులలో 20 వేలమంది కార్మికులు పాల్గొన్నారు.

మేదినోత్సవ సందర్భంలో ఇక్కడ జరిగిన ఒక సభలో కేంద్ర ఆరోగ్య శాఖామంత్రిణి రాజకుమారి అమృత్ కౌర్ మాట్లాడుతూ కార్మికులంతా ఐక్యంగా ఉండవలసిన ఆవశ్యకతను గురించి ఉద్ఘాటించారు. కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులామ్ మహమ్మద్ మరొకచోట జరిగిన సభలో ప్రసంగించారు.

టాంగాబండ్లవారి హర్తాలు

ఢిల్లీలో ఎనిమిదివేల టాంగా బండ్ల వారు హర్తాలో పాల్గొన్నారు.

కలకత్తాలోని రిక్షాబండ్లవైనా, ప్రయివేట్ బస్సులపైనా నేడు మేదినోత్సవ సూచకంగా ఎర్రజెండాలు ఎగిరాయి. బెంగాల్ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు, యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసులు సంయుక్త అధ్వర్యాన సాయంత్రం ఒక బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది.

మధ్య ప్రదేశ్‌లోని పుల్గాన్‌లోని జవుళి కార్మికులు నేడు మే దినోత్సవంలో పాల్గొనేందుకు మిల్లులు మూయడానికి యజమానులు నిరాకరించగా సమ్మెచేశారు. నాగపూర్‌లో ఉన్న రెండు జవుళి మిల్లులలో ఒకటి పూర్తిగా మూతబడింది. మరొక దానిలో కొద్దిమంది పనిచేశారు.

త్రిచేంద్రంలో జరిగిన కార్మికుల సభలో ముఖ్యమంత్రి శ్రీ పట్టంతాను పిళ్లై ప్రసంగించారు. హైదరాబాద్‌లో కార్మికులు పెద్ద ఊరేగింపు జరిపారు.

ఫ్రెంచి ఇండియా రాజధాని పుదుచ్చేరిలో కార్మికులు మే దినోత్సవం జరుపుకొనడానికి అధికారులు అనుమతి నిరాకరించారు. ఊక్కు టోపీలతో పోలీసులు సన్నీలు తిరిలించిన తుపాకులతో పట్టణ వీధులలో రోజంతా గస్తీ తిరిగారు.

ఢిల్లీలోని మేదినోత్సవ విపరీతం

ఢిల్లీలో మూడు ప్రధాన ట్రేడ్ యూనియన్ సంస్థల తరఫున ఊరేగింపులు, సభలు ఏర్పాటు చేయబడ్డాయి.

గుర్గావ్ మార్కెట్టును నేడు మూసివేశారు. టాంగా బండ్లవారు హర్తాలో పాల్గొన్నారు. ఢిల్లీలో మేదినోత్సవాన్ని ఊరేగింపులు సభలు నేడు బంద్ అయినాయి.

ఉదయం ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆధ్వర్యాన పదివేలమంది కార్మికులతో కొన్ని, పాత ఢిల్లీలో బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది. సాయంత్రం గాంధీ మైదానంలో జరిగిన పెద్ద బహిరంగ సభలో పలువురు ప్రసంగించారు.

జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు యాజమాన్యాన జరిగిన సభలో కేంద్ర ఆరోగ్యమంత్రిణి రాజకుమారి అమృతకౌర్ ప్రసంగిస్తూ కార్మికులంతా ఐక్యంగా ఉంటే వారి కోర్కెలను ఏప్రభుత్వమైనా ఒప్పుకోక తప్పదన్నారు.

మే దినోత్సవ సందర్భంలో మరొకచోట జరిగిన బహిరంగసభలో కాశ్మీర్ ప్రధాని బక్షీ గులామ్ మహమ్మద్ మాట్లాడుతూ కార్మికుల ఆర్థిక పరిస్థితులు సక్కబడని పక్షంలో రాజకీయ స్వాతంత్ర్యం సాధించుకొన్న ఫలితం ఉండదన్నారు.

ప్రజాసోషలిస్టుల నాయకత్వానగల మజ్దూర్ సంఘం ఆధ్వర్యాన సాయంత్రం జరిగిన సభలో దాదాపు 36 కార్మిక సంఘాలు పాల్గొన్నాయి.

ఆగ్రాలో

ఆగ్రాలో జరిగిన మే దినోత్సవ ఊరేగింపులో మిల్లు కార్మికులతోపాటు అనేకమంది గుమాస్తాలు, ఇతర మధ్యతరగతి ఉద్యోగులు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. పట్టణంలోని పలువాడల్లో సభలు జరిగాయి. సాయంత్రంజరిగిన పెద్దబహిరంగసభలో దేశంలో రాజకీయ స్వాతంత్ర్యంతోపాటు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని కూడా సాధించుకోవాలని పలువురు ఉద్ఘోషించారు. శ్రీనగర్‌లో కూడా మే దినోత్సవ సభలు జరిగాయి.

జమ్మూలో

జమ్మూలో నేడు కార్మిక సంఘాలు మేదినోత్సవాన్ని ఊరేగింపులు సభలు

(మిగతా 4 వ పేజీలో)

కొరియా సమస్యపై సప్తరాజ్యాల చర్చలు

ఉత్తర, దక్షిణ కొరియాలతో సహా అయిదు అగ్రరాజ్యాల సంప్రతింపులు

జెనీవా, మే 1

కొరియా సమస్యపై అయిదు అగ్రరాజ్యాలూ ఉత్తర దక్షిణ కొరియాలూ నేడు రెండుగంటలసేపు రహస్యంగా ఒక ప్రత్యేక సమావేశం జరిపాయి.

గత వారంరోజులుగా కొరియా సమస్యపై జెనీవాలో 19 దేశాలు చర్చించుతున్నాయి.

"ఈ సమావేశంలో పరస్పర అభిప్రాయాలను తెలియజేసుకొన్నాం" అని ఈ దేశాలు తర్వాత ఒక ప్రకటన చేశాయి.

ఈ సంప్రతింపులకు ఏమైనా అభివృద్ధి కనిపించిందా అని ప్రశ్నించగా దక్షిణ కొరియావిదేశాంగమంత్రి "అలా నిజ చెప్పలేను"అని అన్నాడు.

కొరియా సమస్య చర్చించుకున్న 19 రాజ్యాల సమావేశం, ఈ ఏడు రాజ్యాలు సంప్రతింపులకు అనుకూలంగా సోమవారం నాడు ముగియవచ్చునని అనుకొంటున్నారు.

వచ్చేవారం ఇండోచైనా సమస్యను జెనీవాసభ చర్చించుతుంది.

ఇండోచైనా సమస్య చర్చలలో వియత్‌మిన్ ప్రతినిధులు పాల్గొనేందుకు సియాత్మాపు అంగీకరించే విషయమై నేటి రాత్రి అర్ధరాత్రివరకు ఒక ప్రకటన చేయవచ్చునని అనుకొంటున్నారు.

ఇండోచైనాపై చర్చలు అయిదు అగ్రరాజ్యాలు, వియత్‌నామ్, లావోస్, కాంబోడియా, వియత్‌మిన్‌లకు పరిమితమై వుంటాయని అనుకొంటున్నారు.

వియత్‌నామ్ విదేశాంగ మంత్రి, వియత్‌మిన్ పట్ల తమ ధోరణిని గురించి పాశ్చాత్య అగ్రరాజ్యాలకు నేడు తెలియజేస్తాడట.

కొరియా సమస్యను ఉత్తర, దక్షిణ కొరియాలతో సహా అయిదు అగ్రరాజ్యాలు చర్చించాలన్న సూచనను బ్రిటన్, అమెరికా విదేశాంగ మంత్రులు సూచించారు. అందుకు సోవియట్ చైనాలు అంకురించాయి.

ఈ ఏడు రాజ్యాల సభకు ఇద్దరు ముగ్గురు సలహాదారులతో మాత్రమే ఆయా దేశాలు పాల్గొన్నాయి. ఈ సభను "అయిదు అగ్రరాజ్యాలు" ఉత్తర దక్షిణ కొరియాలు పాల్గొంటున్న సభగా డల్లెస్ భావించడం లేదట. చైనాను అగ్రరాజ్యంగా ఇంకా అతడు గుర్తించడంలేదు. ఒక ప్రత్యేక సమస్యను చర్చించడానికి ఏర్పరచబడిన సభగానే దీనిని డల్లెస్ భావిస్తున్నాడు.

కొరియా యుద్ధంలో పాల్గొన్న 16 దేశాలు పాశ్చాత్య దేశాల సూచనను ఒక దానిని చర్చించి అంగీకరించాయి. కాని వాటిని ఇంకా "కొరియా సభ"లో వారు ప్రతిపాదించలేదు.

1954 మే 3 సోమవారం
జయ సంవత్సర
వైశాఖ శుద్ధ
పాడ్యమి రా. 11-33
భరణి ప. 3-27

విశాలాంధ్ర

3-5-54 సోమవారం

హర్షనీయం

"ఒకరి సర్వంసహాధికారాన్ని ఒకరు, ఒకరి సరిహద్దుల్నొకరు గౌరవించుకుంటూ, ఒకరి అంతర్గత వ్యవహారాల్లో ఒకరు జోక్యం కలిగించుకోకుండా, ఒకరి సరిహద్దుల నొకరు అతిక్రమించకుండా, సమాన ప్రతిపత్తిమీద యిరుపక్షాలకూ లాభదాయకంగా పరస్పరం శాంతితో మెలగాల"నే సూత్రంపై భారత చైనా ప్రభుత్వాలు టిబెట్‌ను గురించి ఒక ఒడంబడిక చేసుకున్నాయి.

"ఇతరుల జోక్యం లేకుండా వుంటే, తమ సమస్యల్ని స్నేహపూర్వకంగా పరిష్కరించుకోగలవని రెండు పెద్ద ఆసియా రాజ్యాలు, ఎంతో ఆతురత చెందుతున్న ప్రపంచానికి రుజువు చేశాయి. . . జయప్రదంగా ముగిసిన యీ రాయబార సంప్రదింపులు యింతటితో ఆగక మన రెండుదేశాల మధ్య అనేక రంగాల్లోనున్నహితత్వం పెంపొందించగలవు. అటువంటి స్నేహ సహకారాలు మనలో మనకే గాక ఆసియాలోనూ ప్రపంచంలోనూ శాంతిని బలపరచేందుకే ఎంతో తోడ్పడగలవు" అని ఈ ఒడంబడికపై చైనాలోని భారత రాయబారి వ్యాఖ్యానించాడు.

80 కోట్ల ప్రజా సీకంతో గూడిన, చైనా భారత దేశాలు సామ్రాజ్య వాదుల వైఖరికి ఈ ఒడంబడిక ద్వారా ఒక చెంపపెట్టు పెట్టాయి. సామ్రాజ్యవాదులు తమంత తాముగా యిటువంటి న్యాయ సూత్రాలపై వాళ్ళ జీవితంలో యేఒడంబడికకూ అంగీకరించలేదు. పైగా చిన్న చిన్న సమస్యల్నే పెద్ద పేచీలుగా రెచ్చగొట్టి, యుద్ధాలు తెచ్చి తమ దోపిడీని కొనసాగించుకొంటూ వచ్చారు.

చైనాకు దురాక్రమణబుద్ధి నాపాదించి దుమారం లేవగొట్టాలని మన దేశంలో ప్రయత్నించిన "అమెరికన్ లాబీవర్గాల" కు కూడా యీ ఒడంబడిక ఒక చావు దెబ్బ గొట్టింది. కాశ్మీర్‌లో తన ఏజంట్లను పెట్టి, పేక్ అడ్డుబ్బా ప్రభుత్వాన్ని బట్టలో వేసుకొని భారత దేశానికే గాయిత్వాలని అమెరికా సామ్రాజ్యవాదులు తలపెడుతున్నపుడు భారత ప్రజానీకం క్రోధావేశపడ్డది. కాని ప్రజా బాహుళ్యులకూ మరికొందరి పెద్దలకూ ఆవిషయం పట్టలేదు. పోగా ఆ కోపాగ్నిని ప్రశాంతంగా నున్న టిబెట్టు సరిహద్దువైపుకు మరిల్చాలని దురాక్రమణ ప్రయత్నం ఒకటిచేసి విఫలమైన విషయం మనం మరచిపోలేము. చైనా తన శాంతి హస్తాన్ని భారత దేశం వైపు ఎలా చాచి వుంచిందో అనుభవం చాటి చెప్పుతూన్నది.

అంతర్జాతీయ న్యాయసూత్ర పాలనకు యీ ఒడంబడిక ఒక చక్కని అడుగుజాడ. చెనీవాలో జరుగుతున్న అగ్రరాజ్య మహాసభకు యిదొక మార్గదర్శిని.

సాంప్రదాయసిద్ధంగా భారత దేశానికి టిబెట్టుతో నున్న వ్యాపార, సాంస్కృతిక సంబంధాలను యింకా పెంపొందించుకునేందుకు చైనా అంగీకరించటం ముదావహం. గతంలో భారత ప్రభుత్వ పాలకులుగా బ్రిటిషు సామ్రాజ్యవాదులు చైనానుండి గుంజుకున్న అసమాన హక్కుల కొరకు పట్టుబట్టకుండా భారత ప్రభుత్వం సముచిత వైఖరి ప్రదర్శించటం హర్షనీయం.

కాంగ్రెసు అల్లరి

ఇతర కార్యక్రమాలు సన్నగిల్లగా ప్రతిపక్షాలవారి మీటింగులన్నీ చెడగొట్టటమే కాంగ్రెసువాదులొక పనిగా పెట్టుకున్నట్లున్నది. నందికొట్కూరులో కమ్యూనిస్టుపార్టీ మీటింగు కొనసాగనీయకుండా కాంగ్రెసువాదులు జరిపించిన గూండాయిజం జగద్విదితం. కృషీకార్ లోక్‌పార్టీ నాయకుడు శ్రీ లచ్చన్నగారు నంద్యాలలో యేర్పాటు చేసుకున్న మీటింగును చెల్లాచెదరు చేయటమూ తెలిసినవిషయమె. మేదినోత్సవ సందర్భంలో బందరులో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు ఉపన్యసిస్తున్న మీటింగును భగ్నం చేసేందుకు కాంగ్రెసు "విద్యాలయ విద్యార్థులు" పూనుకున్నట్లు యిప్పుడే ఒక వార్త తెలుపుతోంది.

సభా సాంప్రదాయాలకు భిన్నంగా అసందర్భమూ అసభ్యమూఅయిన ప్రశ్నల్ని లెక్కకు మించి వేసి ఉపన్యాసములరగకుండానే సమాధానాలివ్వాలని అల్లరి ప్రారంభించి గలాటాలకు దిగటం వీరి ఎత్తుగడగా నున్నది. ప్రజలకు నచ్చచెప్పగలమనే ఆశలుడిగిన కాంగ్రెసువాదులు ప్రశాంతంగా నున్న ఆంధ్ర రాజకీయ జీవితాన్ని కలుషితం చేయటానికి యిటువంటి దుర్మార్గ దౌర్జన్య పద్ధతులకు ఒడిగడుతున్నారా అనే సందేహం కలుగుతోంది.

రాజధాని చర్చ సందర్భంలో ప్రాంతీయ దురభిమానాల్ని రెచ్చగొట్టిన మంత్రులు ఆంధ్ర దేశంలో ఏమూల మీటింగులు పెట్టినా ప్రతిపక్ష పార్టీలూ ప్రజలూ ప్రశాంతంగానే కొనసాగనిచ్చారే! నిన్నగాక మొన్న గుంటూరుజిల్లాలో పర్యటించి వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గోపాలరెడ్డిగారు తన పర్యటన ప్రశాంతంగా కొనసాగేందుకు కాంగ్రెసేతర పక్షాలు తోడ్పడినందుకు అభినందించారే!

సభా సాంప్రదాయాన్ని మంగాపి అయినా నేర్చుకోనక్కర లేదా? ఇప్పుడైనా ఆంధ్ర కాంగ్రెసు నాయకులు త్వరపడి యిటువంటి దురాగతాలను కట్టిపెడతారా లేదా అనేదే మా సూటి ప్రశ్న. లేకుంటే, యీ చేష్టలను ప్రజాస్వామికవాదులూ ప్రజలూ సహించరని హెచ్చరించుతున్నాం. ఆంధ్ర రాజకీయ జీవితం కలుషితం చేసిన నేరం వారిపైనే వుంటుందని హెచ్చరిస్తున్నాం.

పాకిస్తాన్ ప్రభుత్వం సాధించిన విజయం

కరాచీ, మే 1

పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయంతో పాటు సైనికసహాయంకూడా ఇవ్వడానికై అమెరికా అంగీకరించడం తాజా కారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనూ సాధించిన ఘన విజయంగా పేర్కొంటూ పాకిస్తాన్ ప్రధాని మహమ్మదాలీ పాకిస్తాన్ రేడియోలో నేడుప్రసంగించాడు. పాకిస్తాన్ రాజ్యాంగపరిషత్ ఈ ఏడాది చివరకు లిఖితరాజ్యాంగాన్ని తయారు చేస్తుందని ఆయన చెప్పాడు.

నందికొండ ప్రాజెక్టు నిర్మాణం

శ్రీ కన్వార్‌సేన్ వద్దకు ప్రాజెక్టు కమిటీ రాయబారం

న్యూఢిల్లీ, మే 1

ఇటీవల జరిగిన ఒంగోలు మహాసభలో ఎన్నుకోబడ్డ నందికొండ ప్రాజెక్టుకమిటి తరఫున అధ్యక్షుడు శ్రీ రామయ్యబాబరి, సభ్యులైన శ్రీ పి. వి. రాఘవయ్యగార్లు 28 వ తేదీన సాంకేతిక నిపుణుల సంఘాధ్యక్షుడు అయిన శ్రీ కన్వారుసేన్ గారిని కలుసుకున్నారు. [ఈ వార్తను క్లుప్తంగా ఇతరత్రా ప్రచురించాం. సం.] వీరి వెంట ప్లానింగ్ కమిషన్ సభ్యులు అయిన శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య, నండూరి ప్రసాదరావు, ఈశ్వరరెడ్డిగార్లు కూడ వున్నారు. రాయబారవర్గం, నందికొండ ప్రాజెక్టు నిర్మాణంలో జరుగుతున్న జాప్యాన్ని గురించి ఆంధ్రప్రజలు చెందుతున్న ఆందోళనను గురించి వివరించి దాని తక్షణ నిర్మాణాన్ని కోరుతూ అందు కనుగుణ్యంగా తాను చైనాకు వెళ్ళకముందే సంయుక్త రిపోర్టు పరిశీలనను ముగించి అంతిమ నిర్ణయ నిమిత్తం ప్లానింగ్ కమిషన్‌కు పంపగలనని గా కన్వారుసేన్ గారికి చెప్పారు.

రాయబారవర్గం చెప్పినది సావధానంగా విని అందుకు సమాధానంగా కన్వార్‌సేన్‌గారు యిలా అన్నారు: "ఆంధ్ర - హైద్రాబాద్ ప్రభుత్వాల సంయుక్త రిపోర్టు జాలుగురోజులక్రిందటనే మా దగ్గరకి పంపబడింది. అందువల్ల దాని పరిశీలన నేను చైనా వెళ్ళేలోపల సాధ్యంకాదు. అంతేకాకుండా అది మూడు డైరెక్టర్లేవల్ల పరిశీలింపబడవలసివుంటుంది. కాబట్టి సహజంగా కొంతకాలం జరుగుతుంది. నేను లేని కారణం వల్ల పరిశీలన కార్యక్రమం కుంటుపడదు. అంతిమ పరిశీలనను నేను రేవ వాంలో చైనానుండి తిరిగి వస్తూ చేస్తాను. రిపోర్టులో కూడ పూర్తి భిన్నట్టాలేదు. కావలసిన వివరాలను త్వరలోనే పంపమని ఆంధ్ర, హైద్రాబాదు ప్రభుత్వాలకు వ్రాస్తాం." చివరకు లోకసభ్యులు కన్వారుసేన్ ప్రాజెక్టు ప్రాశస్త్యాన్ని అంగీకరిస్తూ, నిపుణుల పరిశీలన, ప్లానింగ్ కమిషన్ అంగీకారం అనుకున్న విధంగానే జరిగే పక్షంలో రాబోయే మిలకాలంలో ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభం కావచ్చునే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

తర్వాత రాయబారవర్గం ఒంగోలు మహాసభ తీర్మానానుసారం ఎగువ కాల్వ-గిడుగోటి స్కీముయొక్క అవసరాన్ని వివరించి దానియొక్క నిర్మాణానికికూడ ఈసంవత్సరమే పూనుకోవలసిందిగా కోరింది. దీనిపై ఆంధ్ర ప్రభుత్వం పంపిన రిపోర్టును పరిశీలిస్తున్నామని, ఈస్కీమును గురించి ఆంధ్ర ప్రభుత్వం మైసూరు ప్రభుత్వంతో సంప్రదింపులుకూడ సాగించగలనని వుంటుందని కన్వారుసేన్ అన్నారు.

(వి. వి.)

సింధు మంత్రి వర్గంలో కలతలు

గవర్నర్‌కు ముఖ్యమంత్రి సలహా

కరాచీ, ఏప్రిల్ 30

తన మంత్రివర్గంలో ఇద్దరు తనమాట వినడం లేదనీ, వారిని తొలగించవలసిందనీ సింధు ముఖ్యమంత్రి పీర్జాదా అబ్దుస్‌సత్తార్ సింధు గవర్నరును అభ్యర్థించాడు.

హోంమంత్రి కాజీ అక్బర్, రెవెన్యూ మంత్రి పీర్ అలీ మహమ్మద్ రషీద్‌లు ముఖ్యమంత్రిని స్థాన భ్రష్టుణ్ణి చేయడానికి తీవ్రకృషి చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

పాకిస్తాన్ కాశ్మీర్ భాగంలో కుట్రలు

సర్దార్ మహమ్మద్ ఇబ్రాహీం ప్రకటన

ఆజాద్ కాశ్మీరు నాయకుడు సర్దార్ మహమ్మద్ ఇబ్రాహీం పాకిస్తాను చేత అక్రమించబడిన కాశ్మీర్ భూభాగం నేడు కుట్రలకు నిలయం అయిపోయిందనీ, పాకిస్తాన్ ప్రభుత్వంలో, కాశ్మీర్ వ్యవహారాలశాఖ కాశ్మీర్ సమస్యను మరింత సంక్లిష్టం చేయడానికి ఈ ఏర్పాటు చేసిందనీ ఒక ప్రకటన చేశాడు. ఆజాద్ కాశ్మీర్ స్వతంత్ర ప్రతిపత్తికి ఆటంకం కలిగించి ఈ సంక్షోభం కలిగించిందని ఆయన ఆగ్రహించాడు.

విజయవాడలో అపూర్వంగా మే దినోత్సవ ప్రదర్శనలు

రేషనలైజేషన్, రిట్రెంచిమెంటులను నిషేధించాలని తీర్మానం

విజయవాడ, మే 1

విజయవాడలో ఇటీవల ఎన్నడూ లేనంత మహోత్సాహంతో మే దినోత్సవ ప్రదర్శనలు జరిగాయి. పట్టణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన జరిగిన ఈ ప్రదర్శనలు బహిరంగసభలో యావత్తు పట్టణ కార్మికులు పాల్గొని తమ సంఘటితశక్తిని ప్రదర్శించారు.

ఉదయం పట్టణంలోని వివిధ కార్మిక నివాస ప్రాంతాలలోను కార్యాలయాల వద్ద ఎర్రజండాలు ఎగురవేయబడ్డాయి. ప్రభాతభేరీలు జరిగాయి.

సాయంత్రం 5 గంటలకు వించిపేటలోని రైల్వే లైపెన్సుడ్ పోర్టర్స్ యూనియన్ ఆఫీసునుండి ఊరేగింపు ప్రారంభమైంది. ఊరేగింపులో పట్టణంలోని సిమెంటు, ప్రెస్, మోటారు, పౌండ్రి, పి. డబ్ల్యు. డి, పర్నిచర్, హోటలు, ఫ్యాక్టరీ, రైల్వే పోర్టర్లు మున్సిపల్ బి. వి. టి., జూట్‌బిక్స్, ఎల్ట్రిపిటీ మొదలయిన అన్ని పత్రికలకు సంబంధించిన 16 సంఘాలవారు ఉన్నారు. కార్మిక స్త్రీలు కూడా ప్రదర్శనలో ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.

"మేడే-జిందాబాద్", "హైద్రాబాద్, ఆటం బాంబులను నిషేధించాలి" "నిరుద్యోగ సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలి." కార్మిక చట్టాలను ప్రభుత్వం అమలు పరచాలి" అనే నినాదాలు చేసుకుంటూ కొత్తపేట మీదుగా సామరంగంచౌక్, రైల్వేబ్రిడ్జి, గవర్నరు పేటల మీదుగా మున్సిపల్ ఆడిటోరియంకు వూరేగింపు చేరుకుంది.

ఆంధ్ర సిమెంటు కంపెనీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ యస్. వి. సుబ్బరాజుగారు సభకు అధ్యక్షత వహించారు.

ఆంధ్రరాష్ట్ర ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ జోస్యభట్ల సత్యనారాయణగారు ప్రసంగించుతూ నిరుద్యోగ సమస్య తీవ్రమై, కార్మికులు అతి విషమ పరిస్థితుల నెదుర్కొంటున్న సమయంలోను ఆటం, హైడ్రోజన్ బాంబుల ప్రమాదం ప్రబలంగా వున్న సమయంలోను జరుగుతున్న ఈ మే దినోత్సవానికి ప్రత్యేక ప్రాముఖ్యముందన్నారు.

యుద్ధంవలన ముందునష్టపడేది శ్రామికవర్గం

ఇంకా ఇలా అన్నారు:

"యుద్ధంవల్ల ధరలు పెరిగి శ్రమజీవుల జీవితం దుర్భరమౌతున్నది. గత యుద్ధం మన దేశంలో జరక్కపోయినా దాని ఫలితాలను మనం అనుభవించాం. పాలడబ్బాలు దొరక్కా పసిపిల్లలు చనిపోయిన ఘటనలున్నవి. యుద్ధం ప్రారంభమైతే స్వైన్‌ఫ్లూకి చెప్పుకోబడేదెవరు? తిండిలేక అల్లాడే పేద ప్రజలు, మధ్యతరగతి ప్రజలు స్వైన్‌ఫ్లూకి బలవుతారు. ఈవిధంగా యుద్ధభారం శ్రమజీవుల నెత్తిపైనే పడుతుంది. శ్రమజీవులంతా యుద్ధానికి వ్యతిరేకంగా నడుం బిగించాలి. మేదినోత్సవం నాడు యుద్ధోన్మాదుల పన్నాగాలను సాగనివ్వమనీ, శాంతి ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోతామని కార్మికవర్గం శపథం తీసుకోవాలి" అని అన్నారు.

శాసనసభ్యులు శ్రీ తమ్మిన పోతరాజుగారు కార్మికులు సంఘటితశక్తి చూపినప్పుడే హక్కులు సాధించుకోగలరనీ, కార్మికవర్గ ఐక్యత వున్నప్పుడే సంఘటితశక్తి యినుమడించుకుందని అన్నారు. కార్మికులమధ్య చీలికలుపెట్టే నాయకత్వానికి స్వస్తిచెప్పి కార్మికులు ఐక్యతను కాపాడుకోవాలన్నారు. యే రాజకీయాభిప్రాయానికి చెందినప్పటికీ కార్మికసంఘాలు ఒకేత్రాటిమీద నడవాలన్నారు. ఒకేసంఘంలోను, వివిధ కార్మిక సంఘాలమధ్య ఐక్యత పెంపొందించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర ట్రాన్స్‌పోర్ట్ ఎలెక్ట్రిక్ పనివారల నాయకుడు శ్రీ జాన్‌రాజు. ఎలెక్ట్రిక్ పనివారల కష్టాలను వివరించారు. ప్రభుత్వం చేసిన కార్మిక చట్టాలనే ప్రభుత్వం అమలు జరపకపోవడం శోచనీయమన్నారు.

సిటీట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యదర్శి శ్రీ ఎన్. వి. ఆర్. శాస్త్రిగారు సిటీ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ కార్యకలాపాలను సమీక్షించారు. లయన్ల శాస్త్రిగారు ప్రవేశపెట్టిన తీర్మానాలు బహిరంగసభలో ఆమోదించబడ్డవి.

రేషనలైజేషన్ నిషేధించాలి

నిరుద్యోగ నిర్మూలనకు సత్వర చర్యలు తీసుకోడంతోపాటు భారత ప్రభుత్వం రేషనలైజేషన్, రిట్రెంచిమెంటులను నిషేధిస్తూ చట్టం చేయాలనీ, ప్రభుత్వం కార్మిక చట్టాలను చేయడమేగాక వాటిని అమలుపరచే బాధ్యత కూడ తీసుకోవాలని తీర్మానించబడ్డది. మరో తీర్మానంలో కార్మిక చట్టాలను సక్రమంగా అమలు జరిపించడానికి చట్టరీత్యా సంపాదించిన హక్కులను భద్రపరచుకోడానికి మేడే సందర్భంలో ప్రతిజ్ఞ తీసుకున్నారు. ఇంతవరకూ సిటీట్రేడ్ యూనియన్ కౌన్సిల్‌లో చేరని సంఘాలను చేరమని ఆహ్వానిస్తూనూ, కార్మికవర్గ ఐక్యత, ఆటం బాంబుల నిషేధం మొదలైన తీర్మానాలు ఆమోదించబడ్డవి.

వివాదాస్పద పురంలోను, కార్మిక చౌక్‌లోను మేడే సందర్భంలో ఉదయం ప్రభాతభేరీ, జెండా ప్రతిష్టాపన జరిగింది. రాత్రికి బహిరంగసభలు జరిగాయి.

రాజమండ్రిలో

మే-డే ఉదయమయ్యేసరికల్లా రాజమండ్రి పట్టణంలోని కార్మిక పేటలలో ఎర్రజండాలు రెపరెపలాడ సాగాయి. వీగోడమీద చూసినా పట్టణమంతా మే-డే నినాదాలతో కూడిన వాల్ పోస్టర్లే కనిపించాయి.

ఉదయం గం. 7-30 లకు జట్లు లేబరు యూనియను ఆఫీసుదగ్గర ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు శ్రీ బాలాజీదాస్ ఎర్రజండాను ఎగురవేశారు. టౌనుహాలు దగ్గర సెంట్రల్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ జెండాను కౌన్సిలు అధ్యక్షులు శ్రీ పాలకోడేటి సూర్యప్రకాశరావుగారు ఎగురవేశారు.

టౌను హాలు నుండి సుమారు ఒక అర మైలుకు పైగా నున్న బ్రహ్మాండమైన ఊరేగింపు సెంట్రల్ ట్రేడు యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యాన పట్టణ వీధులగుండా సాగింది. ఊరేగింపులో కార్మేడ్ స్టాలిన్, ఆమరజీవి పొట్టి శ్రీరాములు పెద్ద చిత్రాలు ప్రముఖంగా ఉన్నాయి. పేపరుమిల్లు, అడితీ, మున్సిపల్, కలప, స్పిన్నింగు మిల్లు ప్రెస్, సిగర్, జట్లు, రిక్షా, తదితర కండెక్టలబండ్లు, అల్యూమినియం, ఇర్డడి పరిశ్రమల కార్మికులు తమ తమ సంఘ బోర్డులతో పాల్గొన్నారు. గీత కార్మికులు తమ సామగ్రితో- "మద్యనిషేధ చట్టాన్ని రద్దుచేయాలి" అని వ్రాసుకున్న నినాదాలుగల మేకాగుడ్డతోను ఎర్రజెండాలతోను పాల్గొన్నారు.

ఊరేగింపు రాజమండ్రి స్టేషన్ మీదుగా మెయిన్‌రోడ్డు గుండా గోదావరి స్టేషన్‌దాటి, జాంపేట, శ్యామలాంబ గుడిమీదుగా గుండా సాగి కుంతపేటకు చేరుకుంది. అక్కడ ఊరేగింపులోని కార్మికులను మే డే ప్రాముఖ్యతను గురించి, పట్టణ కార్మికవర్గ యిబ్బందులపై శ్రీ బాలాజీదాసు, సి. ప్రభాకరచారిగార్లు ఉపన్యసించారు.

ధవళేశ్వరంలో

ధవళేశ్వరంలో పి. డబ్ల్యు. డి. వర్కర్సు యూనియన్, గ్రామకమ్యూనిస్టుపార్టీల ఆధ్వర్యాన మే-డే ఊరేగింపు వర్కుషాపు నుండి బయలుదేరి పురవీధులగుండా సాగి, పి. డబ్ల్యు. డి. వర్కర్సు యూనియన్ ఆఫీసుకు చేరుకొంది. అక్కడ యూనియన్ జెండాను యూనియన్ సంయుక్త కార్యదర్శి శ్రీ వాసా రత్నంగారు ఎగురవేసారు.

పంచాయితీ బోర్డు సొమ్ము అపహరణ

ఆర్తమూరు బోర్డు అధ్యక్ష, ఉపాధ్యక్షుల అరెస్టు

రామచంద్రపురం, ఏప్రిల్ 30

పంచాయితీ బోర్డు సొమ్ము కాజేశారనే ఆరోపణ నిజమైనందున రామచంద్రపురం తాలూకా ఆర్తమూరు గ్రామ పంచాయితీబోర్డు అధ్యక్షుడు శ్రీ సత్తి పెదవెంకటరెడ్డిగారిని, ఉపాధ్యక్షుడు శ్రీ చిర్ల వరిసిరెడ్డిగారిని మండపేట సర్కిల్ ఇన్‌స్పెక్టరు శ్రీ రామారావుగారు 24 వ తేదీన అరెస్టుచేశారు.

వైస్ ప్రెసిడెంటు బోర్డు అధ్యక్షుడూ, ఉపాధ్యక్షుడూ ఒకరి కొకరు కూడబలుక్కొని గ్రామంలోని పాయఖానా దొడ్లు, రోడ్లు నిమిత్తం ఖర్చు పెట్టడానికని కేటాయించిన డబ్బు రు 800/- లు, జిల్లాబోర్డునుండి గ్రామ పంచాయితీకి వచ్చిన చెక్కు రు 2304-12-0లు కాజేశారని ఇటీవల కొందరు మహజరు పెట్టారు. (వి. వి.)

మద్యనిషేధం రద్దుకోరుతూ విశాఖపట్నం రాయబారం

మే 12 వ తేదీన నడుపుటకు ఆంధ్రరాష్ట్ర గీతకార్మికసంఘ నిర్ణయం

తణుకు, మే 1

మద్యనిషేధచట్టం గురించిన రామమూర్తి కమిటీ వారి సూచనలు ప్రభుత్వం ఆమోదించాలని కోరుతూ ఈ నెల 12 వ తేదీన విశాఖపట్నానికి ఒక రాయబారం నడుపుటకు ఆంధ్ర రాష్ట్ర గీత కార్మికసంఘంవారు నిర్ణయించారు.

వేలాదిగా గీత కార్మికులు 12 వ తేదీన విశాఖపట్నం వచ్చి రాయబారంలోను, తదనంతరం జరిగే బహిరంగసభలోను పాల్గొనాలని కోరుతూ రాష్ట్ర గీత కార్మికసంఘం తరఫున శ్రీ జక్కంపెట్టి వెంకట్రావుగారు నేడు ఒక ప్రకటన చేస్తూ ఇలా తెలియజేశారు.

కాంగ్రెసు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మద్య నిషేధచట్టం అనేక సమస్యలితాలకు దారితీసింది. దీనివలన లక్షలాది నిరుద్యోగులయ్యారు. ఈచట్టాన్ని రద్దు చేయాలని గీత కార్మికులు ప్రయత్నాలు చేసిన తీవ్రాందోళన కలవ ప్రభుత్వం చివరకు రామమూర్తి కమిటీని నియమించింది. రామమూర్తి కమిటీ వారు వాస్తవ పరిస్థితులను గమనించి మద్యనిషేధచట్టం విఫలమైందని ఎత్తిచూపారు. ప్రతిష్టకోసం ఈ చట్టాన్ని యథాతథంగా ఉంచాలని తాపత్రయపడే శ్రీ సంజీవరెడ్డి లాంటివారికి ఇదొక చిక్కు సమస్యగా తయారైంది. అందుచేత ఈ ప్రజాందోళనను పెడమార్గం పెట్టించడానికి "నిరా" అను మతింయతామని ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించింది. రామమూర్తి కమిటీ రిపోర్టు మీద అసెంబ్లీలో వీరుచ్చకు రాకుండా చేశారు.

కాని ప్రజాభిప్రాయానికి వ్యతిరేకంగా ఆంధ్ర ప్రభుత్వంపోవటంసాధ్యం కాదని తేలిపోయింది. రామమూర్తి కమిటీ సూచనలపై అసెంబ్లీ చర్చకు ప్రభుత్వం అంగీకరించక తప్పలేదు.

విశాఖపట్నంలో ఈ నెల 10 వ తేదీనుండి జరుగబోతున్న ఆంధ్ర అసెంబ్లీ 13 వ తేదీన రామమూర్తి కమిటీ సూచనలపై చర్చ జరుపుతున్నది.

అందుచేత ఆంధ్ర గీత కార్మికులు ఇంతవరకు జరిపిన ఆందోళనలో సంతృప్తిపడక ఈ సార్లైనా మద్యనిషేధచట్టం రద్దుచేసేట్టు చేయవలసి ఉంది. ఉదాసీనత వహించి లేదోకుయుక్తితో మద్యనిషేధ చట్టాన్ని యదా తథంగా ఉంచుటకు ప్రభుత్వం ప్రయత్నంచే అవకాశం ఉంది.

ఈ ప్రమాదాన్ని గుర్తించి 13 వ తేదీన అసెంబ్లీ చర్చ సందర్భంలో రామమూర్తి కమిటీ రిపోర్టులోని ముఖ్యాంశాలు ఆమోదింపజేయుటకు 12 వ తేదీన ప్రభుత్వం వద్దకు ఆంధ్ర రాష్ట్ర గీత కార్మిక సంఘం రాయబారం నడుపుటకు నిర్ణయించింది. ఈ రాయబారాన్ని తదనంతరం జరిగే బహిరంగ సభకు జరుపరం చేయుటకు వేలాది గీత కార్మికులు రావలసిందిగా కోరుతున్నాను.

దుగ్గిరాల నియోజక వర్గం ఉపఎన్నిక

కమ్యూనిస్టు అభ్యర్థిని నిలబెట్టేందుకు గుంటూరుజిల్లా కమిటీ నిర్ణయం

గుంటూరు, మే 1

కాంగ్రెసు శాసనసభ్యుడు శ్రీ అవుతు రామిరెడ్డిగారి మృతివల్ల ఖాళీ అయిన దుగ్గిరాల నియోజకవర్గంనుండి ఆంధ్ర శాసనసభకు జరిగే ఉప ఎన్నికకు కమ్యూనిస్టు అభ్యర్థిని నిలబెట్టాలని ఇటీవల జరిగిన గుంటూరుజిల్లా కమ్యూనిస్టు కమిటీ సమావేశంలో నిశ్చయించబడింది.

ఈ సందర్భంలో గుంటూరుజిల్లా కమ్యూనిస్టు కమిటీ ఈ క్రింది ప్రకటన విడుదలచేసింది.

దుగ్గిరాల నియోజకవర్గం ఉపఎన్నిక కార్యక్రమం మే 10 వ తేదీ నామినేషన్లతో ప్రారంభమౌతుంది. జూన్ 20 వ తేదీన ఎన్నికలు జరుగుతాయి.

రెండు సంవత్సరాల కాంగ్రెసు దివాళాకోరు పరిపాలన అనంతరం, రాజకీయాలలో కనీస నైతిక ప్రమాణాలను కూడా పాటించని ప్రకాశం, సంజీవరెడ్డిగార్ల కుతంత్రాల అనంతరం యీ ఎన్నికలు జరుగనున్నాయి. కాంగ్రెస్ ప్రజావ్యతిరేక విధానాలు కుతంత్రాలపై తీర్పు యిచ్చే అవకాశం ప్రజలకు లభ్యమయింది.

కమ్యూనిస్టుపార్టీ యీ రెండుసంవత్సరాలుగా ప్రతిపక్షంలో అగ్రస్థానం వహించి రాష్ట్రమూ, రాజధాని, హైకోర్టు, ప్రాజెక్టులూ, బంజరుభూతిదితర సమస్యలపై నిలచి పోరాడింది. కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిని ఈ ఎన్నికలలో నిలబెట్టి కాంగ్రెసు విధానాలను ప్రతిఘటించడం, పజలను ఐక్యపర్చడం అవసరమని జిల్లాకమిటీ అభిప్రాయపడుతోంది.

కులతత్వవాదులూ, భూస్వాములూ ప్రజలను చీల్చుటకు చేసే కుంటె ఎత్తులను ఓడించి కాంగ్రెసు విధానాలకు వ్యతిరేకంగా వివిధ రాజకీయాభిప్రాయాలు గలవారూ, ప్రజలూ కమ్యూనిస్టు అభ్యర్థిని బలపరచి విజయం చేకూర్చాలని జిల్లా కమ్యూనిస్టుకమిటీ విజ్ఞప్తి చేస్తోంది.

జిల్లాలో గ్రామ గ్రామాన వివిధ శాలు వసూలుచేసి, ఎన్నికల నిధికి సమర్పించాలని, వలంటీర్లు విరివిగా చేరి ఎన్నికల కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజలూ ప్రజాసేవకులూ విజ్ఞప్తి చేస్తోంది.

మే 7 వ తేదీన కొల్లిపరలో జరుగనున్న నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి రైతు, కూలీ పెద్దలు, ప్రజాసేవకులు హాజరు కావాలని, అక్కడనే జరుగనున్న ఎన్నికల ప్రారంభోత్సవంలో పాల్గొని జయప్రదం చేయాలని జిల్లా కమ్యూనిస్టు కమిటీ కోరుతుంది.

పాక్-అమెరికా సైనిక సంధి ప్రతికూల సదస్సు

మే 7, 8, 9 తేదీలలో ఢిల్లీలో

విజయవాడ, మే 1

పాక్-అమెరికా సైనిక సంధికి వ్యతిరేకంగా జాతీయ సదస్సు ఢిల్లీలో ఈ నెల 7, 8, 9 తేదీలలో జరుగు సందర్భంలో ఆంధ్రరాష్ట్ర శాంతిసంఘ సహాయ కార్యదర్శి శ్రీ వై. బాలకోటయ్యగారు ఈ విధంగా ప్రకటించుతున్నారు.

భారతదేశ శాంతి పుణ్యమంలో అత్యంత ప్రాముఖ్యమైన యీ జాతీయ సమావేశం న్యూఢిల్లీలో కానిస్టిట్యూషన్ క్లబ్‌లో 7 వ తేదీ సాయంత్రం గం॥ లకు ప్రారంభించబడుతుంది.

యీ సమావేశంతోపాటు యీ కన్వెన్షన్‌కోసం రచయితల, సమావేశం కూడా జరుగుతుంది. కళా ప్రదర్శన ఏర్పాట్లుకూడా జరుగుతున్నాయి.

యీ సదస్సు గౌరవాధ్యక్షులు శ్రీ పండిట్ ఓంకార్ నాథ్ నాయకత్వాన వైద్యానికి ప్రదర్శనాలు కూడా జరుగుతాయి.

సదస్సులో పాల్గొనే ఇతరరాష్ట్రాల ప్రతినిధులకు, పరిశీలకులకు న్యూఢిల్లీలో లాడ్జింగు వసతులు చూపుతారట. అయితే ముందుగా యీ సదస్సు సన్నాహక కమిటీ కన్వీనరు సందలాల్ జోషీ, 107, హౌస్ ఎవెన్యూ, న్యూఢిల్లీ కి ప్రతినిధులు, ఎప్పుడు, ఎక్కడ వసతులు దొరుకునదీ తెలియపర్చితే సకాలంలో వసతులు ఏర్పాటుచేయగలరట.

గౌ॥ ఆంధ్ర ప్రతినిధులు రవ తేదీ బయలుదేరి ఢిల్లీ చేరవలసియుంటుంది.

ఈజిప్టులో అరెస్టులు

కల్లోలం కలగించదలచారని ఆరోపణ

కైరో, ఏప్రిల్ 29

"వైద్యాలలో కల్లోలం పుట్టించేటందుకు ప్రయత్నించినట్లు నిరూపణ అయినాక కొంతమంది ఉద్యోగులను డిస్మిస్ చేశారు."

— అంటూ నేడు ఈజిప్టు విప్లవ సంఘ ప్రధాన కార్యాలయం ఒక ప్రకటన చేసింది.

మే 1 వ తేదీన కల్లోలాలు కలిగించేటందుకై సంకల్పించారంటూ నిన్నటి రోజున 12 మంది వైద్యాధికారుల్నీ, 45 మంది పత్రికా విలేకరులు, విద్యార్థులు, కార్మికనాయకుల్నీ అరెస్టు చేశారు.

మేడేనాడు తిరుగుబాటు తీసుకురావడానికై కమ్యూనిస్టులు కుట్ర చేశారనీ, వారికి ఇదివరలో మాస్కో లో ఈజిప్టు రాయబారిగావున్న మహమ్మద

హైద్రాబాద్‌లో విజేతలుగా వర్తించినది కాంగ్రెస్‌వారే

నరేంద్రజీ ప్రకటనకు తెలంగాణా కమ్యూనిస్టు కమిటీ సెక్రటేరియటు సమాధానం

హైద్రాబాద్, ఏప్రిల్ 30

హైద్రాబాదును విభజించి భాషారాష్ట్రాలను నిర్మిస్తే వెనకబడివున్న హైద్రాబాదు భాగాలలో ఇతర రాష్ట్రప్రజలు "విజేతలు"గా ప్రవర్తించి అణచివేస్తారంటూ హైద్రాబాదు కాంగ్రెసు నాయకుడు నరేంద్రజీ చేసిన ప్రకటనను ఖండిస్తూ తెలంగాణా కమ్యూనిస్టు కమిటీ సెక్రటేరియట్ ఈ విధంగా ప్రకటన చేస్తూంది.

కాంగ్రెసుతోసహా అన్ని రాజకీయ పార్టీలు, హైద్రాబాదు సంస్థాన విచ్ఛిత్తిని కోరుతున్న ఈసమయంలో ప్రముఖ కాంగ్రెసు నాయకుడు, పండిత నరేంద్రజీ సంస్థాన విచ్ఛిత్తిని వ్యతిరేకిస్తూ చేసిన ప్రకటన నిజాం అనుకూల శక్తులను బలపర్చడానికే ఉపయోగ పడుతుంది. సంస్థాన విచ్ఛిత్తికలవి ప్రక్క రాష్ట్రాల వారు "విజేత"లైపోతారని, "హైద్రాబాదీయు"లు ఆర్థికంగా, రాజకీయంగా వైజ్ఞానికంగా వెనుకబడి ఉండడంవలన వారికి భవిష్యత్తు వుండబోదనీనీ తెచ్చే వాదనలు నిరాధారమైనవీ, మోసపూరితమైనవీ అని చెప్పవచ్చును.

హైద్రాబాదు సంస్థానంలో, పోలీసుదమ్యతనుండి నేటి వరకూ ఏదో ఒక రూపంతో అధికారంలో నున్నది, నరేంద్రజీగారి కాంగ్రెసు పార్టీయే. "విజేతలు"గా ప్రవర్తించిన, ప్రవర్తించుతున్న అధికారులను ప్రక్క రాష్ట్రాల నుండి కొని తెచ్చింది కాంగ్రెసు ప్రభుత్వమే. పరిపాలనా యంత్రాన్ని బలపర్చడానికనీ శాంతి భద్రతలను కాపాడుటానికనీ కాంగ్రెసు ప్రభుత్వమే వీరిని తీసుకొని వచ్చి తెలంగాణా ప్రజా వుద్యమాన్ని అణిచివేయడానికి వారిని వుపయోగించిన విషయం అందరికీ తెల్సిందే. ఇలాంటి అధికారుల దురాగతాలను బహిరంగంగా విచారణచేసి శేరస్తులను శిక్షించాలని ఇప్పటి ప్రజాసేకం కోరుతూ వచ్చింది. ప్రక్క రాష్ట్రాల ప్రజానీకం ఈ కోరికను సంపూర్ణంగా బలపరిచింది. వారికి ఈ "విజేతల" యెడ ఎట్టి సానుభూతి అభిమానము లేదని నరేంద్రజీ ఇప్పటికైనా గుర్తించడం మంచిది. కాగా నరేంద్రజీ పార్టీయైన కాంగ్రెసు పార్టీయే వీరిని బహిరంగంగా విచారణ చేయడానికి నిరాకరిస్తూ వచ్చింది.

కాంగ్రెసుదే ఈ బాధ్యత

సంస్థాన విచ్ఛిత్తితో ఏర్పడే విశాలాంధ్ర, సయుక్త మహారాష్ట్ర, ఐక్య కర్ణాటక రాష్ట్రాలలో ఇంకా ఇలాంటి "విజేతలు" మిగిలివుంటే వానికి బాధ్యత కాంగ్రెసు పార్టీదే. కాని మరొకరిది కాదు. కొత్తగా ఏర్పడబోయే భాషారాష్ట్రాల ప్రజా వుద్యమం వీరిని అధికారంలో లేకుండా చేయగలంత శక్తివంతంగా వుంటుందని మాత్రం నరేంద్రజీ గుర్తించడంమంచిది.

సంస్థానంలోని తెలుగు, మహారాష్ట్ర, కన్నడ ప్రజలు వెనుకబడి వుండడానికి ప్రధాన కారణం నైజాం నవాబు, జాగీరుదారీ, భూస్వాముల దోపిడీ పరిపాలనలో ప్రజలకూ, వారి మాతృభాషలకు స్థానంలేని కలగూరగంపగా వున్న హైద్రాబాదు సంస్థానమే. పోలీసుచర్య తర్వాత 7 సంవత్సరాల నుంచి కాంగ్రెసు పరిపాలనను సాగించుతున్న ప్పటికీ ప్రజలలో చెప్పుకోతగిన అభివృద్ధి కనబడనేకపోయినప్పుడు సంస్థానం ఇదేవిధంగా కొనసాగడం అనవసరం. దీనికి బదులుగా సంస్థాన విచ్ఛిత్తితో ఏర్పడే భాషారాష్ట్రాలలో ప్రజలు మాతృభాషలో పరిపాలనా వ్యవహారాలు సాగడానికి, పరిపాలన ప్రజలకు అందుబాటులోనికి రావడానికి అవకాశాలు ఏర్పడుటవలన సంస్థానంలోని తెలుగు, మహారాష్ట్ర, కన్నడ ప్రజలు, ఆర్థిక, వైజ్ఞానిక అభివృద్ధితో ఉద్భటంగా వుండగలరు. దీనిని నరేంద్రజీ నిరాకరిస్తున్నారు.

ఈదృష్టితో మాచినప్పుడు నరేంద్రజీ సంస్థాన విచ్ఛిత్తికి వ్యతిరేకంగా తీసుకొనబోయే చర్యలు రాష్ట్రాల పునర్వ్యవస్థ జస్టిస్ కమిటీకి మెమోరాండం, ఇచ్చినప్పుడు ప్రదర్శనలను ఏర్పాటు చేయడం – నిజాంను అత్యంత బలపర్చే అభివృద్ధినిరోధక శక్తులకే తోడ్పడతాయిగాని ప్రజల కేమాత్రం వుపకరించవు. కనుక మేము ప్రజానీకాన్ని ఇలాంటి వాటితో సంబంధం పెట్టుకోగూడదని ప్రార్థిస్తున్నాము.

మోడర్న్ ఇండియా కోల్డ్ డ్రింక్స్
మెయిన్ రోడ్, గుంటూరు.

పెద్దింపేట రైతాంగంపై అదనపు శిస్తు

రద్దు చేయాలని అభ్యర్థన

చెక్కలి, ఏప్రిల్ 26

శ్రీకాకుళంజిల్లా రైతునాయకులు శ్రీ టి. వెంకటేశ్వరరావుగారు యిలా వ్రాస్తున్నారు.

బొబ్బిలి తాలూకా పెద్దింపేట గ్రామంలోనున్న 400 ఎకరాలు లీడును అక్కడి రైతులు 20 సంవత్సరాలకు పైనుండి సాగుచేసుకొని అనుభవిస్తున్నారు. ఆ భూమి ఎస్టేటుక్రింద నున్న కాలంలో ఎకరానికి రు 0-8-0 శిస్తు మాత్రమే రైతులు చెల్లిస్తూవుండేవారు.

కాని 1950 లో ఎస్టేటు ప్రభుత్వ స్వాధీనం అయిన తరువాత ఆ శిస్తును రు 2-10-0 లకు పెంచారు. అయినప్పటికీ రైతులు చెల్లిస్తూనే వున్నారు. ఈ సంవత్సరం యీ శిస్తు యింకా పెంచి మొత్తం శిస్తులో రు 4-15-0 కట్టవలసిందని రెవిన్యూ అధికారులు రైతులను నిర్బంధిస్తున్నారు.

అసలే కరువు కాటకాలకు లోనై భుక్తికే చాలీచాలని పంటలు పండే ఆ భూమిపై ఇంతపెద్ద మొత్తాలను చెల్లించగలశక్తి పెద్దింపేట రైతాంగానికి లేదు.

కొండ డిప్పివైనున్న యీ లీడు భూమిని సాగుకోసం తీసుకురావడానికి అక్కడి రైతాంగం ఎన్నో వ్యయ ప్రయాసలకు లోనయ్యారు. గత సంవత్సరం దహనమైపోయిన కొంపలను పైతం తిరిగి నిర్మించుకొనే తాహతులేక 40 రైతుకుటుంబాలవారు యమయాతనలు పడుతున్నారు.

ఈ స్థితిలోనున్న పెద్దింపేటరైతాంగంపై విధిస్తున్న అధిక పెనాల్టీని రద్దుచేసి లాగడ వసూలుచేసిన నామమాత్రపు శిస్తు 0-8-0 మాత్రమే వసూలు చేయాలని కోరుతున్నాను.

బందరులో ఘోర అగ్ని ప్రమాదం

50 వేల రూపాయల కిమ్మతుగల ఆస్తి నష్టం

బందరు, ఏప్రిల్ 30

బందరు రామునాయుడుపేటలో శ్రీ కోకా జగన్నాథరావుగారి 'ది ఆంధ్రా ఫర్‌నిచర్ వర్క్స్' అడితీకి ఇటీవల నిప్పంటుకొని పూర్తిగా కాలిపోయింది. సుమారు 50 వేల రూపాయల ఆస్తి నష్టం అయినట్లు అందనా వేయబడుతోంది. ఆలస్యంగావచ్చినా మంటలను ఆర్పేందుకు ఫైర్ యింజన్లు, కొందరు పట్టణంలోనివారు తీవ్రంగా కృషి చేశారు. కాని దగ్గరలో సరిఅయిన నీటి సదుపాయం లేనందువల్ల పూర్తిగా అడితీ తగలపడిపోయింది.

వడాలి గ్రామంలో అగ్ని ప్రమాదం

12 ఇండ్లు దహనం

వడాలి, ఏప్రిల్ 30

కైకలూరు తాలూకా, వడాలి గ్రామంలో నిన్నటిదినం నిప్పంటుకొని పన్నెండు ఇండ్లు దహనమైనవి. డబ్బు, కలపు, బంగారం వగైరా 8 వేలరూపాయల వరకు నష్టం జరిగింది.

నిజాము రాజభవనం ఒక కఠోర నరకం

హైద్రాబాద్ మాజస్ట్రేటు కోర్టులో ఒక న్యాయవాది దరఖాస్తు

హైద్రాబాదు, ఏప్రిల్ 29

నిజాం రాజభవనంలో వందలమంది యువతులు, యువకులు, బాలబాలికలు బానిసస్థితిలో బంధించబడివున్నారనీ, వారి సంఖ్యనుకూడా తెలుసుకొనే అవకాశాలు లేవనీ, వోటింగు స్వేచ్ఛ, పెండ్లిండ్లు చేసుకొని జీవించే అవకాశాలు కూడా వారికి లేకుండా నిర్బంధించబడివున్నారనీ తెలుపుతూ హైద్రాబాదు వకీలు శ్రీ బి. జి. కేస్కారు హైద్రాబాదు జిల్లా మేజస్ట్రేటు ముందు పిటీషనును దాఖలుచేశారు.

రాజభవనం (కింగ్‌కోఠీ) ఉత్తరపు వేపు ద్వారంవద్ద కాపలావాళ్ళ మధ్య కన్నీరు కారుస్తూ నిలబడివున్న ఒక యువతిని తాము స్వయంగా చూశామనీ, ఆక్షణంనుంచి వాకబులుచేయగా దిగువ విషయాలు తెలియవచ్చాయనీ శ్రీ కేస్కారు తెలిపారు.

రాజభవనంలో కనీసం 300 మంది యువతీ యువకులు బానిసత్వదశలో బందీలుగా నిర్బంధించబడి వున్నారు. వారిని తరగతులుగా విభజించి ఆయా తరగతుల కనుగుణంగా నిర్ణయించిన ఆహారాన్ని ఇస్తున్నారు. మీర్ ఉస్మాన్ అలీఖాన్ (నిజాము) కూతుళ్ళకు పెళ్ళి చేసుకొనే అవకాశం లేదు. ఆవిధంగా రాజభవనంలో నేడు 200 మంది వరకూ యువతులు బలవంతపు కన్యాత్వ స్థితిలో వుంచబడి వున్నారు.

రాజభవనంలోని మైనరు ఉద్యోగుల స్థితిగతులను తెలుసుకొనేటందుకై రాష్ట్ర ప్రభుత్వపు సాంఘిక సేవా శాఖాధికారులకు కూడా ప్రవేశం ఇవ్వబడడం లేదు. లోపల వున్న సంఖ్యా వ్రాసుకొనేటందుకు మహాభావుద్యోగులు రాజభవనం లోకి వెళ్ళారు. లోపలవారికి లీగల్ కౌన్సెలు లేదు. అయినా వారందరికీ రేషను కూడే ఇస్తున్నారు. దేశం అంతటనీ వోటింగు జరుక్కు వచ్చినా రాజభవనంలోని 400 మందికి పైగా వోటింగు హక్కులేదు.

రాజభవనం పరిస్థితులను తెలుసుకొనేటందుకై వేర్వేరు ప్రభుత్వ శాఖలకు శ్రీ కేస్కారు వ్రాశారు. ఒక్క జనాభా శాఖవారు మాత్రమే సమాధానం యిచ్చారు. వారయినా కేంద్ర ప్రభుత్వానుమతి లేనిదే వివరాల నివ్వబోమని తెలిపారు.

ఈ సమస్యను కోర్టు ముందుకు తీసుకుపోవడం తమకు ప్రమాదకరమనీ, అయినా రాజభవనంలోని 400 మంది ప్రజల క్షేమంకోసం తామీ పనికి పూనుకొంటలసివచ్చిందనీ శ్రీ కేస్కారు తమ దరఖాస్తులో తెలిపారు.

ఈ విషయమై రిపోర్టునందజేయవలెనని నగర పోలీసు కమీషనరుకు మాజస్ట్రేటు ఆజ్ఞాపించారు.

వివాహ సందర్భంలో 'విశాలాంధ్ర' పత్రికకు విరాళాలు

విజయవాడ, మే 1

ఈ నెల 25 వ తేదీన వెంట్రప్రగడ గ్రామంలో శ్రీ ఇదలవాడ గోపాలకృష్ణ, మద్దుకూరి వీణా కుమారిగార్ల వివాహసందర్భంలో "విశాలాంధ్ర"నిధికి విరాళంగా ఇరువదిఅయిదురూపాయలు యిచ్చారు.

శ్రీ చుండూరి నరసింహారావుగారిపై చిరునోముల హత్య కేసుల కొట్టివేత

బస్సు తగులబెట్టారంటూ మరో కేసు ఆరోపణ

వరంగలు, ఏప్రిల్ 27

వరంగలుజిల్లా కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ చుండూరి నరసింహారావుగారిపై పోలీసులు 10 మాసాలుగా నడుపుతున్న చిరునోముల హత్య కేసులు రెండూ నిరాధారాలని నిన్న వరంగలు సెషన్సుజడ్జి త్రోసివేశారు. వారిపై ఇంకా కేసులుండడంచేత శ్రీ నరసింహారావుగారు విడుదల చేయబడలేదు.

శ్రీ చుండూరి నరసింహారావుగారు వరంగలు జిల్లా రైతుసంఘం అధ్యక్షులు, కమ్యూనిస్టుపార్టీ నాయకులూను. వీరూ, కొడిదెల శీతారామయ్య, మల్లెల వెంకటేశ్వర్లుగార్లూ 1949 ఆగస్టు 12 వ తేదీన వుదయం 9 గంటలవేళ చిరునోముల గ్రామంలో పురుషోత్తమరావు, గుడిమల్లు నరశింహారావుగార్ల ఇండ్లపై దాడిచేశారనీ, వారిద్దరినీ ఈడ్చుకువచ్చి రాఘవయ్య అనే వారి యింటిముందు కాల్చి చంపేరనీ పోలీసు కేసు.

పురుషోత్తమరావు తల్లి రామకోటమ్మ, వదిన రాజ్యలక్ష్మమ్మగార్లు ఆ ఘటనాకాలంలో ఘటనా స్థలంలోనే వున్నారు. వారిని పోలీసులు మొదటి సాక్షులనుగా తెచ్చారు. కాని వారిద్దరూకూడా తాము నరశింహారావుగారిని చూడలేదనిసాక్ష్యంలోచెప్పారు. చనిపోయిన పురుషోత్తమరావుగారి చెల్లెలు శీతారామమ్మ మూడో పోలీసు సాక్షి. ఈమె కూడా నరసింహారావుగారిని మొట్ట మొదటి పర్యాయంగా ఖమ్మం కోర్టులోనే చూశానని, అంతకు పూర్వం చూడలేదనీ చెప్పింది. నాలుగో సాక్షి సరస్వతమ్మ యనే యామె మువగబుకోర్టులో యిచ్చిన సాక్ష్యానికి విరుద్ధంగా తాను నరసింహారావుగారిని హత్య సమయంలో చూశానని చెప్పింది.

పరస్పర విరుద్ధాలతోకూడుకున్న సాక్ష్యాల్ని త్రోసిపుచ్చుతూ సెషన్సు జడ్జి రెండు కేసులనూ కొట్టివేశారు.

శ్రీ నరసింహారావుగారిని పోలీసులు సంవత్సరక్రితం అరెస్టుచేసి వారిపై తొమ్మిదికేసులను పెట్టారు. దీనిలో ఆరు కేసులు మొదటి నాలుగు మాసాలలోనే కొట్టివేయబడ్డాయి. మరి రెండింటిని ఇప్పుడు కొట్టివేశారు. మిగిలిన కేసు కూడా కొట్టివేస్తారనే విశ్వాసంతో పోలీసులు శ్రీ నరసింహారావుగారిపై బస్సు సదేనినో 1948 లో తగులబెట్టారంటూ ఒక కేసును ఈమధ్యనే పెట్టారు.

శ్రీ రావుగారికి పైన చెప్పిన నిరాధారమయిన కేసులలో ఏదోవిధంగా శిక్ష వేయించాలనే కక్షతో జిల్లాకాంగ్రెసునాయకులు కొలిపాక కిషన్‌రావు, బొమ్మగంటి సత్యనారాయణరావుగార్లు పోలీసులవెంట తిరిగి, దొంగసాక్ష్యం కూర్చడానికీ, సాక్షులచేత కూటసాక్ష్యం పలికించడానికీ ఎన్నో పాట్లుపడ్డారు. కాని వారి కుట్రలన్నీ విఫలం అయ్యాయి.

రైతు కార్యకర్తల అరెస్టు : హింస

మెదక్ జిల్లాలో పోలీసుల ఘోరాలు

మెదక్, ఏప్రిల్ 29

మెదక్ జిల్లాలోని కాజేపల్లిలో పోలీసులు నలుగురు రైతుసంఘకార్యకర్తల్ని అరెస్టుచేసి తీవ్ర హింసలకు గురిచేస్తున్నట్లు తెలంగాణా కమ్యూనిస్టుపార్టీ ఆఫీసుకు నేడు తంతివార్త వచ్చింది.

అందరికీ వినియోగించే తరకటూరు చెరువు

భూస్వామికి కట్టబెట్టవద్దని ప్రజాందోళన

బందరు, ఏప్రిల్ 30

బందరు తాలూకా తరకటూరు గ్రామంలోనున్న ఒక పెద్ద చెరువు మరమ్మత్తులంటేక మెరకవేసింది. ఈ చెరువును మరమ్మతుచేయించి ప్రజలవినియోగానికి తోడ్పడవలసిందని కోరుతూ తరకటూరు గ్రామప్రజలు పై అధికారులకు లాగడ అర్జీలు పెట్టుకొన్నారు.

ఈ చెరువును తన స్వప్రయోజనం కొరకు కాజేయడానికి మంచి భూవసతి కలిగివున్న కాట్రగడ్డ స్వామి అనే ఒక కాంగ్రెసు వారి స్వప్రయత్నాలు చేస్తున్నారు. ఈ యత్నయేనాడూ ఫలితమవకపోవటానికి రాజకీయ బాధితుడనే సాకుతో యీ చెరువును ఆక్రమించుకొని సాగుచేసుకొనేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నాడు.

గ్రామస్థులందరికీ వినియోగపడే చెరువును రాజకీయ బాధితుడనే సాకుతో కాట్రగడ్డ స్వామి గారికి కట్టబెట్టడం అపుజేయాలని తరకటూరు గ్రామప్రజలు ఆందోళన చేస్తున్నారు. (వి. వి.)

కారుకింద పడి బాలిక దుర్మరణం

డ్రయివరు వగైరాలు పరారీ

బందరు, ఏప్రిల్ 30

బందరు తాలూకా బంటుమిల్లి ఉపాధ్యాయుడు శ్రీ దాసరి మనస్సేగారి కుమార్తె హేలీనా సత్యశీల అను 7 సంవత్సరాల బాలిక ఇటీవల పాఠశాలనుండి వస్తుండగా, బందరు, పెడన బంటుమిల్లి మీదుగా గుడివాడ వెళ్ళే ఒక లైసెన్సులేని చిన్నకారు ఆమెపై పడింది. ఆమె ఎడమకాలు తుంటలైంది.

బాలిక కారుకింద పడగానే బంటుమిల్లిలో ప్రథమ చికిత్స చేయించి ఆమె తలిదండ్రులకు అప్పగించడానికి బదులు, డ్రయివరు, క్లీనరు వగైరాలు ఆమెను కారులో వేసుకొని వెంటనే నానా తిరుగుళ్లు పడుతూవచ్చి, ఆమెను బందరు ఆసుపత్రిలో దిక్కులేని బాలిక అంటూచేర్పించి పరారయ్యారు. ఆబాలిక రెండో రోజు మరణించింది.

ఆమెతండ్రి ఈ విషయమై పూర్తి వివరాలతోటి బంటుమిల్లి పోలీసు అధికారులకూ, ఉన్నతాధికారులకూ మహజరు పెట్టాడు. (వి. వి.)

దివితాలూకా జమాబందీ

అర్జీదారుల అభ్యర్థనలకు అధికారులు పెడచెవి

బందరు, ఏప్రిల్ 30

ఈ సంవత్సరం దివితాలూకా జమాబంది జిల్లాకలక్టరుగారి ఆధ్వర్యాన జరిగింది. మాజేరులోని గుండేరు పర్రలు సాగుచేసిన చెరుకూరు మాణిక్యాలరావు (మల్లవోలు)ఫని కొండనరసింహం (గుండుపాలెం) అను పేదరైతులు పెనాల్టీ తగ్గించమని అర్జీలు ఏప్రిల్ 27 వ తేదీని స్వయంగా జమాబంది ఆఫీసరుగారి కిచ్చారు. సాయంత్రం వరకు వేచివున్నా ఈ అర్జీదారులను పిలువనేలేదు. చివరకు పెనాల్టీలు తగ్గింపులేదని ఆగ్రహపడిపోయినట్టు కరణం బైటికువచ్చి చెప్పేవరకు అర్జీదారులకు తెలియనే తెలియదు.

ఈ రైతుల పక్కనే భూస్వాములు, చల్లపల్లి జమీందారు, అతనిఅనుచరులు ఆక్రమించినబంజర్లున్నాయి. వాటికిపెనాల్టీలులేవు అర్జీతో ప్లానుకూడావేసి స్వయంగా చెప్పుకుందామని వెళ్ళిన రైతులగోడు కలక్టరు వినవేలేదు. క్రింది ఆఫీసర్ల సలహాతోనే పెనాల్టీలు నిలిపారు.

ఈ సంవత్సరం బందరు – దివితాలూకాలలో బంజరు సాగుచేసిన రైతులపై పెనాల్టీలు 20 రెట్లవరకు విధింపబడ్డాయి. చాలభాగం తగ్గించలేదు. ఈ పెనాల్టీలు చెల్లించలేని వారిపై గ్రామాధికారులు జప్తులు సాగించి బాధిస్తున్నారు. శిస్తుచెల్లించడానికి వాయిదాలుకూడయివ్వడంలేదు. (వి. వి.)

తెనాలి వాస్తవ్యుడు వ్యవసాయ కూలీ గాలిముట్టి మోషే తన కుమార్తె వివాహ సందర్భంలో 'విశాలాంధ్రకు' అయిదురూపాయలు విరాళం ఇచ్చారు.

విశాఖపట్నంలో పోలీసు దౌర్జన్యం

ఆంధ్ర గవర్నరు రాక సందర్భంలో

[విశాలాంధ్ర ప్రత్యేక విలేఖరి]

విశాఖపట్నం, ఏప్రిల్ 27

ఆంధ్ర గవర్నరు వేసవి మకాం అయిన విశాఖపట్నంకు విచ్చేయగా, రోడ్లు విశాలంగా కనబడేట్లు చేయడానికి పోలీసులు మితిమీరి ప్రవర్తిస్తున్నారు. మెయిన్ రోడ్డు కిరువైపులా, సైడ్ కాలవల ప్రక్కను, ఇళ్ళ అరుగుల మీద, వున్న ప్రజాదారవస్తువులు అమ్మే చిల్లర దుకాణాలను పీకివేస్తున్నారు.

ట్రాఫిక్ సబిన్సెక్టరు, పోలీసులు, లారీలో రావడం, దుకాణాలమీదపడి సామాన్లు చిందరవందరచేసి, లారీలో పడేసుకొనిపోవడం, దుకాణాదారులు యిదేమని అడిగితే బెంచీ మేజిస్ట్రేటు కోర్టుకు హాజరవమనడం జరుగుతున్నాయి.

దుకాణం యెత్తివేసుకోమని ముందు నోటీసు వుండదు. పట్టుకెళ్ళే సామాన్లకు బాబితావుండదు.

గవర్నరుగారు 2 నెలలు వేసవి మకాంచేసే అదృష్టం విశాఖపట్నానికి పడితేనే ఇన్ని హింసలు పెడుతోంటే, యే రాజధానో, హైకోర్టోవస్తే పోలీసులు యింకెంతగా మిడిసిపడి, అట్టహాసం చేసేవారోనని ప్రజలు, దుకాణాదారులు విస్తుపోతున్నారు.

అటు మున్సిపాలిటీ కంట్రాక్టరు జబర్దస్తీగా చేసే ఆక్రమ ఆసీళ్ళవసూళ్ల బాధ, గవర్నరు మకాం పేరుచెప్పి పోలీసులు దుకాణాలు ధ్వంసంచేస్తూ పెట్టే క్షోభ, ఆయా అధికారులు వీళ్ళని అదుపులో పెట్టడానికి యేమీ పట్టించుకోకపోవడం – యివన్నీ పరిస్థితుల్ని దుర్భరంగా తయారుచేస్తున్నాయి.

మున్సిపల్ మార్కెట్ కంట్రాక్టరు జబర్దస్తీ

విశాఖ మున్సిపాలిటీలోని మార్కెట్లలో ఏప్రిల్ ఒకటవతేదీ నుండి ఆశీళ్లు వసూలు చేసుకునేందుకు మార్చి 5 వ తేదీన జరిగిన శేలంపాటలో శ్రీ దాసరి అప్పన్న అనే ఆసామిని చాటుపెట్టుకొని, వేలంపాటలోని మోతుబర్లు కిసిరెడ్డివారు, రు. 77,000 లకు పాడారు. అనేక సంవత్సరాలనుండి కూడా వీరు యీవిధంగా ఎవరో ఒకరికిరెట పాడి అక్రమ వసూళ్లుచేసి లాభం పొందడం, పెత్తనం చెలాయించడం అలవాటు. ఈ మధ్య ఈ అక్రమవసూళ్లు మరొక మెట్టు ముందుకు పోయాయి.

ఈ కంట్రాక్టర్లు మార్కెట్ ఆవరణలోని దుకాణాల నుండే పన్నులు వసూలు చేయాల్సి వుంది. కాని యీ హద్దును అతిక్రమించి, షుమారు 10, 15 రోజులనుండి రోడ్లమీద, మార్కెటుకు 2, 3 ఫర్లాంగుల దూరంవరకు కూడా వున్న చిల్లర దుకాణదారుల నుండి పన్నులక్షణూలు కు పూనుకొని నోటీడబాయింపుతో అణా, చేడ, పావలా అందినంత వరకు వసూలు చేస్తున్నారు. నిర్ణీతమయిన రేటు అంటూ యేమీలేదు. ఇది వరకు యెప్పుడూ లేని యీ రోడ్లమీద వసూలు యేమిటని అడిగితే 'పాట యెక్కువకి పాడాము. కనుక విశాఖపట్నంలో యెక్కడైనా వసూలు చేస్తాము. ఇవ్వాల్సిందే' నని బలాత్కరిస్తున్నారు.

మునిసిపల్ నిధ్రంది కూడా వచ్చి, 'యెక్కువకి పాడుకున్నాడు. ఇవ్వకపోతే యేమౌతుంది? ఇచ్చేయండి' అని పురమాయిస్తున్నారు.

ఇలా హద్దుమీరి అక్రమ వసూళ్లు జరుగుతున్నట్లు మునిసిపల్ అధికారుల దృష్టికి తెచ్చినా కూడా, తెలియనట్లుగా వూరుకుంటున్నారు. కంట్రాక్టరును అదుపులోపెట్టడానికి యెట్టిచర్యా తీసుకోవడంలేదు.

విద్యార్థి యువజన వేసవి రాజకీయ పాఠశాల

పశ్చిమ గోదావరి జిల్లా నాదూరులో

భీమవరం, మే 1

పశ్చిమ గోదావరి జిల్లా విద్యార్థి యువజన వేసవి రాజకీయ పాఠశాల ఈ నెల 15 వ తేదీనుండి 27 వ తేదీ వరకు భీమవరం తాలూకా నాదూరు గ్రామంలో నడుపబడుతుంది. విద్యార్థులను యువకులను ఎదుర్కొనే సమస్యలతోబాటు సాంఘిక, ఆర్థిక, రాజకీయ తాత్విక సమస్యలపై తరగతులుంటాయి. పాఠశాలకు పలువురు ప్రముఖులు రానున్నారు. కావున విద్యార్థులు యువకులు విరివిగా యీ పాఠశాలకు రావాలని జిల్లా విద్యార్థిఫెడరేషన్ కార్యదర్శి శ్రీ వి.యస్. రాజు, యువజన సంఘాధ్యక్షులు శ్రీ సి. హెచ్. నారాయణరాజుగార్లు ప్రకటించుతున్నారు. క్లాసుకు హాజరు కాగోరువారు భోజన సౌకర్యాలకు రు 10/- చెల్లించుతూ జిల్లా విద్యార్థిఫెడరేషన్ భీమవరం, తెలియతేయాలి.

కొత్తపట్నం పాఠశాల

ఈ నెల 7 వ తేదీనుండి 17 వ తేదీవరకు గుంటూరు జిల్లా కొత్తపట్నంలో విద్యార్థులకు ప్రత్యేకంగా రాజకీయ పాఠశాల నడుపబడుతుంది. గుంటూరుజిల్లా కమ్యూనిస్టు కమిటీ ఆధ్వర్యాన జరిగే యీ పాఠశాలలో శ్రీ వై. బలరామమూర్తి, శ్రీ కొరిటాల సత్యనారాయణ, శ్రీ మద్దుకూరి చంద్రశేఖరరావు, శ్రీ తిమ్మారెడ్డి సత్యనారాయణగార్లు పాఠాలు చెబుతారు. పాఠశాలకు వచ్చే ప్రతి విద్యార్థి రు 12/- చెల్లించాలి. 6 వ తేదీ రాత్రికి కొత్తపట్నం చేరుకోవాలని నిర్వాహకులు తెలియజేస్తున్నారు.

సంగెం

ఏప్రిల్ 27 వ తేదీరాత్రి వరంగలు తాలూకా సంగెం గ్రామంలో శ్రీ గోపాలరెడ్డిగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగింది. జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ ఎస్. రామనాథం, తాలూకా కమిటీ కార్యదర్శి శ్రీ హనుమాన్ ప్రసాద్‌గార్లు సభలో వుపన్యసించారు.



ఆంధ్రరాష్ట్ర కల్లుగీత కార్మికసంఘ కార్యవర్గ సమావేశం ఈనెల 11 వ తేదీ మంగళవారం రాత్రి 8 గంటలకు విశాఖపట్నం టర్నర్ సత్రంలో జరుగుతుంది.

రాష్ట్ర చెరుకు ఉత్పత్తిదార్ల సంఘ కార్యవర్గ సమావేశం విజయవాడ రాష్ట్ర రైతుసంఘ కార్యాలయంలో ఈనెల 8 వ తేదీ సా॥ 5 గంటలకు జరుగుతుంది.

ప్రజాస్వామ్య మహిళా సమాఖ్య పట్ల మిత్రరాజ్యసమితి అన్యాయం

7 సంవత్సరాలుగా ఉన్న గుర్తింపును రద్దు చేసినందుకు విజయనగరం మహిళా కార్యకర్తల నిరసన

విజయనగరం, మే 1

ప్రపంచంలోని 56 దేశాల్లో 14 కోట్ల మంది స్త్రీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న అంతర్జాతీయ ప్రజాస్వామ్య మహిళా సమాఖ్య గుర్తింపును మిత్రరాజ్య సమితి రద్దుచేసినందుకు నిరసించుతూ విజయనగరం మహిళాసంఘ కార్యకర్తలు ఇటీవల సమావేశమై ఒక తీర్మానం చేశారు.

గతవారంలో జరిగిన ఈసమావేశానికి పట్టణంలోని వివిధ ప్రాంతాల నుండి మహిళా కార్యకర్తలు హాజరయ్యారు. ఆంధ్రరాష్ట్ర మహిళా సంఘాధ్యక్షులు డా. శ్రీమతి జి. లక్ష్మిగారు కూడా హాజరయ్యారు.

విశ్వరాజ్యసమితి కింద పనిచేస్తున్న ఎకనామిక్ అండ్ సోషల్ కౌన్సిలువారు ఏప్రిల్ 6 వ తేదీన ఎట్టి కారణాలు చూపకుండా తీసుకున్న ఈ చర్యను నిరసించుతూ చేయబడిన పై తీర్మానంలో ఇంకా ఈ విధంగా ఉంది.

"ఈ కౌన్సిలు ప్రపంచస్త్రీల పరిస్థితిని గురించి విచారించుటకు ఒక కమిషను నియమించింది. ఈ కమిషను తన సలహాదారులుగా కొన్ని అంతర్జాతీయ జాతీయ సంఘాలను గుర్తించింది. ఆ విధంగా 1947 నుంచి విశ్వరాజ్యసమితి సలహాదారులలో ఒకరుగా అంతర్జాతీయ ప్రజాస్వామ్య మహిళా సమాఖ్య పని చేస్తున్నది. తన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చుతూవచ్చింది. స్త్రీల హక్కుల రక్షణ గురించి, ఆసియా, ఆఫ్రికా, లాటిను అమెరికాల స్త్రీలు, పిల్లలు, బానిసత్వం గురించి రిపోర్టులు అందించింది. కొరియాలో స్త్రీలపై, పిల్లలపై జరిగిన అత్యాచారాలపై గురించి రిపోర్టు ఇచ్చింది. ప్రపంచ మహిళా సభ రిపోర్టులన్నీ కౌన్సిలుకు అందించింది. ఈవిధంగా బాధ్యతతో ప్రపంచ మహిళా సమాఖ్య పనిచేస్తున్నా కూడ, గత ఆరు సంవత్సరముల నుండి గుర్తించబడిన ఈసంస్థను తొలగించుతూ తీర్మానించటం దురూహ్యం.

భారత ప్రతినిధి మూగనోము

ఎకనామికు ఎండ్ సోషల్ కౌన్సిలులో ఈసమస్య చర్చకు వచ్చినపుడు, భారత ప్రతినిధి ఎటూ వోటు చేయకుండా ఊరుకున్నాడు. మహిళలకు సమానహక్కు న్యాయంచేయాలనీ వాదించే భారత ప్రభుత్వం, ప్రపంచ మహిళలందరికీ ప్రాతినిధ్యం వహించి, వారి హక్కులకొరకు పోరాడుతున్న మహిళాసమాఖ్యని నిషేధించే సమస్యమీద మౌనం వహించడం శోచనీయం. గుర్తింపు రద్దుకు వ్యతిరేకంగా భారత ప్రతినిధి వోటుచేయకపోవడాన్ని సమావేశంవారు గర్హిస్తున్నారు.

56 దేశాల్లో ప్రాతినిధ్యం వుంచుకొని 14 కోట్ల మంది మహిళలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ మహిళా సమాఖ్యను మిత్రరాజ్యసమితి గుర్తించాలనీ, అందుకు స్త్రీ లందరూ ఆందోళన చేయాలని కోరుతున్నారు.

విజయవాడ మహిళాసంఘ తీర్మానం

ఏప్రిల్ 30 వ తేదీ సాయంకాలం విజయవాడ పట్టణ మహిళాసంఘం లక్ష్మీపురములో సంఘ వర్కింగ్ కమిటీ సమావేశం శ్రీమతి కిట్టు బాలాచార్య ఎం. ఎ. బి. ఇ. డి. గారి అధ్యక్షతనుంచి జరిగింది. పట్టణ మహిళా మహాసభా జమ ఖర్చులు ఆమోదింపబడినవి.

కలకత్తాలో జరుగబోవు అఖిలభారత మహిళాసభ గురించి సమావేశంలో చర్చించారు.

ప్రపంచ ప్రజాస్వామ్య మహిళా సమాఖ్యను మిత్రరాజ్యసమితి పలహాదారుగా గుర్తించనందుకు అసమ్మతి తెలుపుతూ తిరిగి సలహాదారుగా తీసుకోవాలని కోరుతూ తీర్మానించారు.

'ప్రతిఒక్క గ్రంథాలయంలో ఉండదగ్గ విజ్ఞానకోశం'

'ఆంధ్రదర్శిని' సమర్పణోత్సవసందర్భంలో శ్రీ తాపీ ధర్మారావుగారి ప్రశంస

విజయవాడ, మే 2

" 'ఆంధ్రదర్శిని' ఆంధ్రదేశంలోని ప్రతి గ్రంథాలయంలోను, ప్రతియింటా పుండదగ్గ గ్రంథరాజం. అనేక సమస్యలపై అనేక-చోట్లగల సమాచారాన్ని ఏర్చికూర్చి అందజేస్తున్న విజ్ఞాన కోశం" అని శ్రీ తాపీ ధర్మారావుగారు నిన్న ఆంధ్రదర్శిని సమర్పణోత్సవ సందర్భంలో అన్నారు.

విశాలాంధ్ర ప్రచురణాలయంవారు ప్రచురించిన 'ఆంధ్రదర్శిని' సమర్పణోత్సవం నిన్న సాయంకాలం రామమోహన గ్రంథాలయంలో జరిగింది. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ తాపీ ధర్మారావుగారు అధ్యక్షత వహించారు. యస్. ఆర్. ఆర్. కాలేజీ లెక్చరర్ శ్రీ పాటిబండ మాధవశర్మ గారు సభను ప్రారంభించారు.

అధ్యక్షులు తాపీ ధర్మారావుగారు మాట్లాడుతూ ఇటువంటి విజ్ఞాన ప్రదాయకమైన 'ఆంధ్ర దర్శిని'ని విశాలాంధ్ర వారు ప్రచురించినందుకు, ఇటువంటి గ్రంథ సమర్పణోత్సవానికి అధ్యక్షత వహించే అవకాశ మిచ్చినందుకు తామెంతో గర్వపడుతున్నామన్నారు. 'ఆంధ్ర దర్శిని' వంటి గ్రంథం నలభై సంవత్సరాల క్రితం ప్రచురించబడి వున్నట్లయితే ఆంధ్రరాష్ట్ర ఉద్యమానికెంతో ఉపయుక్తంగా వుండేదన్నారు. నాయకులమని చెప్పుకునేవారు ఈ కర్తవ్యాన్ని నిర్వహించకపోయినప్పటికీ, యీ నాడు యువకులు ఆ కర్తవ్యాన్ని నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని చెప్పారు. ఉపోద్ఘాతంలో ప్రచురణాలయంవారు 'ఆంధ్ర దర్శిని'నిప్రచురించగలిగినందుకు సంతోషిస్తున్నామని చెప్పుకున్నారు గాని, నిజంగా యిది గర్వించదగ్గ విషయమని చెప్పుకోవలసిందని ధర్మారావుగారన్నారు. ఆంధ్రదర్శినిలో తెలంగాణాను గూర్చి యిచ్చిన సమాచారం విశాలాంధ్ర ఉద్యమ కార్యకర్తలకెంతో ప్రోత్సాహ మివ్వగలదని తలుస్తున్నామని చెప్పారు.

అంతకుముందు శ్రీ పాటిబండ మాధవశర్మగారు 'ఆంధ్రదర్శిని'ని చూచేవరకు ఆంధ్రదేశాన్నిగూర్చి యింత సమాచారం వున్నదనేవిషయం తమకు తెలియలేదనీ, 'దర్శిని' లో తెలుగు సాహిత్యాన్నిగూర్చి వ్రాయబడ్డ వ్యాసాలు గణనీయమైనవని ప్రశంసించారు.

విశాలాంధ్ర సంపాదకవర్గ అధ్యక్షులు శ్రీ మోటూరి హనుమంతరావుగారు 'ఆంధ్రదర్శిని' సంపాదకులను సభికులకు పరిచయం చేశారు. 'ఆంధ్రదర్శిని'ని గూర్చి ప్రసంగిస్తూ తెలుగులో యిటువంటి గ్రంథం వెలువడటం యిదే మొదటిసారిఅనీ, అనేక పరిమితులకు లోనై సంపాదకులు పనిచేయవలసి రావడం వలన కొన్ని లోపాలు వుండవచ్చునని అన్నారు.

తరువాత 'విజయవాణి' సంపాదకులు శ్రీ మల్లంపల్లి శ్రీరామమూర్తిగారు, 'ఆంధ్రపత్రిక' విశేషఖరి శ్రీ పి. వి. ఆర్. శర్మ శ్రీ మానేపల్లి తాతాచారిగార్లు 'ఆంధ్రదర్శిని' ప్రచురణ కృషిని అభినందించారు.

విశాలాంధ్ర ప్రచురణాలయం మేనేజరు శ్రీ డి. వి సుబ్బారావుగారు తమతో సహకరించి సభను జయప్రదం చేయడానికి తోడ్పడినవారికి, ముద్రాపకులకు, ప్రచురణలో సహాయపడిన అందరికి అభినందనలు తెలియజేశారు. 'ఆంధ్రదర్శిని'పై సహృదయంతో చేసే విమర్శనలను స్వీకరించి పునర్ముద్రణ సమయంలో లోట్లను సరిదిద్దుకోడానికి ప్రయత్నిస్తామని చెప్పారు.

ఆంధ్రలో వేపనూనె పరిశ్రమాపకాశాలు

కర్నూలు, మే 1

ఆంధ్రలో వేపనూనె పరిశ్రమకు ఎన్నో అవకాశాలు కలవని అఖిలభారత ఖాదీ కుటీర పరిశ్రమల బోర్డు కార్యదర్శి శ్రీ ప్రాణలాల్ కపాడియా నిన్న నిక్కడ వెల్లడించారు.

ఇప్పుడు ఆహారానికి పనికివచ్చే అనేక తైలాలను సబ్బు పరిశ్రమకు ఉపయోగిస్తున్నారని, వేపనూనెను విరివిగా చేస్తే ఈ నూనెను సబ్బు పరిశ్రమకు వాడవచ్చునని ఆయనఅన్నారు.

చైనా ప్రధానితో ఈడెన్ గోష్ఠి

విందు సందర్భంలో

జెనీవా, ఏప్రిల్ 30

బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఈడెన్, చైనా ప్రధాని చౌ-ఎన్-లై తోను, సోవియట్ విదేశాంగ మంత్రి మాలాటోవ్ తోను నేడు విందారగించారు. విందు సమయంలో ఇండోచైనా సమస్యపై చర్చలు జరిగాయి.

చౌ-ఎన్-లైని కలిసికొనేముందు ఈడెన్ అమెరికా విదేశాంగ మంత్రి డల్లస్‌తో అరగంట చర్చించాడు. మాలాటోవ్ సూచనపై ఈ విందు జరిగిందట. విందు గంటన్నరసేపు సాగింది.

బ్రిటిష్ ప్రతినిధి విందు అనంతరం, మాట్లాడుతూ, ఈ సంప్రతింపులు ముఖ్యంగా ఇండో-చైనా సమస్యపై సభా కార్యక్రమం ఎలా జరగాలన్న దానిని గురించే చర్చించారని తెలియజేశాడు. ఇంకా ఇతర విషయాలు కూడా క్లుప్తంగా చర్చించారట. కాని అవిఏమిటో తెలియజేయలేదు. చైనాను గుర్తించే సమస్యను వారు చర్చించలేదనికూడా ఇతడు అన్నాడు.

విందు సందర్భంలో మంత్రులంతా తమతమ మాతృభాషలలోనే మాట్లాడారు. దుబాషీలు తర్జుమా చేశారు. ఈడెన్ వెంట సలహాదారులు కూడా ఉన్నారు. చౌ-ఎన్-లైతో ప్రయివేటుగా కలియడం ఈడెన్‌కు యిదే మొదటిసారి.

స్విట్జర్లాండ్‌లోని భారతరాయబారి కూడా నేడు చైనా ప్రధానితో 20 నిమిషాలు సంప్రతించాడు.

కేంద్ర పన్నుల విచారణ సంఘం

కర్నూలు, మే 2

శ్రీ జాన్ మత్తయ్ అధ్యక్షతనగల కేంద్రపన్నుల విచారణ సంఘంవారు మద్రాసునుంచి ఇక్కడకు వచ్చారు. వీరు 6 వ తేదీవరకు ఇక్కడ విచారణ జరుపుతారు. (వి. వి.)

అంధ్రరాష్ట్రంలో చెరుకుపంట

నిరుటికన్న ఈ ఏడు తగ్గిందని రివెన్యూబోర్డువారి అంచనా

కర్నూలు, మే 1

ఆంధ్రరాష్ట్రంలో ఈ ఏడాది దాదాపు 27 లక్షల 57 వేల 6 వందల టన్నుల చెరుకు పండుతుందని రివెన్యూ బోర్డువారు అంచనా కట్టుతున్నారు. ఈ మొత్తం పంటనుంచి 2 లక్షల 99 వేల టన్నుల బెల్లం దిగుబడి అవుతుంది.

రాష్ట్రంలో చెరుకుపంట నిరుడు 28 లక్షల 18 వేల 4 వందల టన్నులు పండింది. ఈ ఏడాది లక్ష టన్నులకు పైగా పంట తగ్గింది.

నిరుడు106,200ఎకరాలలో చెరుకు వేయగా ఈఏడు 105,200 ఎకరాలలో మాత్రమే చెరుకుసాగయిందని ఇందులో కూడా కొంత పంట పుచ్చిపోయిందనీ ఈ కారణాలవల్ల ఈ ఏడాది చెరుకు పంట తగ్గిందని రివెన్యూబోర్డు వారంటున్నారు. అదీగాక ఈ ఏడాది అన్ని జిల్లాలలోనూ ఎకరా సగటు పంట కూడా పడిపోయిందంటున్నారు.

ఇండోచైనాలో తక్షణ యుద్ధవిరమణకభ్యర్థన

అగ్నేయ ఆసియా ప్రధానులసభ సమాప్తి

కాండీ, మే 2

ఇండోచైనాలో తక్షణం యుద్ధం విరమించాలనీ, తిరిగి అక్కడ యుద్ధం ప్రజ్వరిల్లకుండా అగ్రరాజ్యాలు తగు చర్యలు తీసుకోవాలని అగ్నేయ ఆసియా ప్రధానులసభ తీర్మానించింది.

ఏప్రిల్ 28 న ప్రారంభమయిన అగ్నేయ ఆసియా ప్రధానులసభ నిన్న రాత్రి 12.40 గంటలకు పూర్తి అయింది.

అగ్నేయాసియా ప్రధానుల సభ నిర్ణయాలను తెలియపరచుతూ నేడు ఉదయం ఎనిమిదిన్నర గంటలకు ఒక అధికార ప్రకటన చేశారు.

ఇండోచైనాలో తక్షణం యుద్ధం విరమించాలనీ, ఇండోచైనా సమస్య పరిష్కారానికి అందుకు ముఖ్యంగా సంబంధించిన పక్షాలు ప్రత్యక్ష సంప్రతింపులు కొనసాగించాలనీ ఈ సభ కోరింది. ఫ్రాన్స్, వియత్ నామ్, కాంబోడియా, లావోస్, వియత్ మిన్‌లను ఆ పక్షాలుగా పేర్కొన్నారు. వీరుగాక అందరూ అంగీకరించిన దేశాలను కూడా పిలవవచ్చు. ప్రధానుల సభ ఇంకా ఇలా ప్రకటించింది.

"ఈ సమస్యకు సంబంధించిన అన్ని దేశాలు, ముఖ్యంగా చైనా, బ్రిటన్, అమెరికా, సోవియట్ యూనియన్‌లు తిరిగి యుద్ధం ప్రజ్వరిల్ల కుండేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి. ఇండో-చైనాకు పూర్తి స్వతంత్రం ఇస్తానని జెనీవాసభలో ఫ్రాన్స్ ప్రకటించాలి. ఇండో-చైనాపై నిర్ణయాలను అమలు పరచుటలో ఐ. రా. స. చేయగల సేవను గూడా ఉపయోగించుకొనేందుకుగాను ఎప్పటికప్పుడు జెనీవా నిర్ణయాలను ఐ. రా. స. కు తెలియజేయాలి."

అనేక సమస్యలపై ప్రధానులకు పూర్తిగా ఏకీభావాన్ని ఆశించవలసిన పని లేకపోయినా, అనేక సమస్యలపై చాలవరకు ఏకీభావం కుదిరిందని యీ ప్రకటన తెలియజేసింది. తదితర సమస్యలపై అధికార ప్రకటన ఇంకా ఇలా తెలియజేసింది.

హైడ్రోజన్‌బాంబు

హైడ్రోజన్ తదితర అణు ఆయుధాల నిషేధానికి ఐ. రా. స. నిరాయుధీకరణ కమిషన్ ఈ విషయంలో చేస్తున్న ప్రయత్నాలకు ఈ సభ హర్షాన్ని తెలియజేస్తుంది.

"హైడ్రోజన్ బాంబును ఇతర అణు ఆయుధాలను పూర్తిగా నిషేధించి తొలగించే వరకు వాటిని ప్రయోగించి చూడరాదు. ఇందుకు సంబంధించిన దేశాలు, ఐ. రా. స., ఈ ఆయుధాలవల్ల కలిగే విపత్కర ఫలితాలు, ఈ ఆయుధాల నిషేధకర్తకై గురించిన భోగట్టాను, అంచనాను ప్రకటించవలసి యుంటుంది. ఇలా భోగట్టాను ప్రకటించడం వల్ల ప్రపంచ ప్రజలలో "వైతన్యం గల్గి, మానవజాతి నాశనానికి దారితీస్తున్న ఈ విషయంలో ఒక అడంబడికకు దారి తీయడానికి దోహదంతీయగలదు." అని ఈ సభ ప్రకటించింది.

చైనాను గుర్తించాలి

ఐ. రా. స. లో చైనాకు ప్రాతినిధ్యం ఈయాలనే సమస్యను అగ్నేయ ఆసియా ప్రధానులు చర్చించారు. చైనాకు ప్రాతినిధ్యం ఈయడం వలన ఆసియాలో స్థిరత్వం ఏర్పడి, ప్రపంచఉద్రిక్తత తగ్గుతుందని భావిస్తున్నారు. చైనాను గుర్తించడం ప్రపంచసమస్యలను ముఖ్యంగా దూరప్రాచ్య సమస్యలను వాస్తవిక దృష్టితో పరిశీలించడం అవుతుంది అని భావిస్తున్నారు."

వలసవిధానం

ప్రపంచ శాంతికి భంగకరం

"వలస విధానం కొనసాగించడం ప్రధాన హక్కులకు భంగకరం. ప్రపంచ శాంతికి ప్రమాదకరం. టునీసియా, మొరాకోలకు స్వాతంత్ర్యం కావాలని ఆ ప్రజలు అడుగుతున్న న్యాయమైన హక్కులను గుర్తించి వారికి స్వపరిపాలనాధికారాన్ని ఈయాలి."

కమ్యూనిస్టు సమస్య

జాతీయ అంతర్జాతీయ రంగాలలో కమ్యూనిజంగురించి అగ్నేయాసియా ప్రధానులు చర్చించారు. తమ తమ అభిప్రాయాలను ఒండొరులకు తెలియజేశారు. ప్రజాతంత్రంలోనే తమకు విశ్వాసంవుందని ప్రకటించారు. తమదేశంలో విదేశీ కమ్యూనిస్టులయొక్క, కమ్యూనిస్టు వ్యతిరేకులయొక్క, లేక వీటికి సంబంధించిన సంస్థలయొక్క జోక్యాన్ని సహించబోమని ఆసియా ప్రధానులు ప్రకటించారు.

పాలస్తీనాలోని అరబ్ కాందిశీకుల సమస్యను పరిష్కరించ వలసిందని ఐ. రా. స. ను కోరారు. పాలస్తీనాలోని అరబ్బులకు తమ సానుభూతిని తెలియజేశారు.

పరస్పర ఆర్థిక సహకార సహాయాలకు సంబంధించిన కొన్ని సమస్యలను కూడా ఈసభ చర్చించింది. ఇక్కడ సూచింపబడిన ప్రతిపాదనలను ఆయా ప్రభుత్వాలకు పంపాలని నిర్ణయించారు. ఒకదేశ ఆంతరంగికవిషయాలలో మరొకరు జోక్యం కల్గించుకోరాదని కూడా నిర్ణయించారు.

ఆఫ్రికా - ఆసియా దేశాల సభ

ఆసియా ఆఫ్రికా దేశాలసభ జరపాలనే సూచనను ప్రధాను లంగీకరించారు. ఈ విషయమై తగుచర్యలు తీసుకోవలసిందిగా ఇండోనీసియాను కోరారు.

మే దినోత్సవాలు

(1 వ పేజీ తరువాయి)

సభలో కృతజ్ఞతాభివందనాలను తెలుపుతూ ఒక తీర్మానం చేశారు.

వలస విధానం, హైడ్రోజన్ బాంబు, భారత కార్మికుల హక్కులు మొదలుగాగల సమస్యలపై అనేక తీర్మానాలు చేయబడ్డాయి.

కలకత్తాలో కార్మికులేగాక వాణిజ్య సంస్థలకు చెందిన గుమస్తాలు ఉత్తర కలకత్తాలోని ఒకపార్కులో బహిరంగ సభద్వారా మేదినోత్సవం జరుపుకొన్నారు.

భారత పత్రికా రచయితల సంఘం తరఫునకూడా మే దినోత్సవం జరుపబడింది.

త్రివేండ్రంలో

త్రివేండ్రంలో మే దినోత్సవం అత్యంత ఉత్సాహంతో కార్మికులు, వివిధ వామపక్షాలు జరిపారు.

కమ్యూనిస్టుపార్టీ, కేరళ సోషలిస్టు పార్టీ, రివల్యూషనరీ సోషలిస్టుపార్టీల తరఫున నగరమంతా నినాదాలతో సైకిల్ ఊరేగింపులు, ఇతర ఊరేగింపులు జరిగాయి.

సాయంత్రం ప్రజా సోషలిస్టుపార్టీ తరఫున కూడా నగరవీధులలో ఒక ఊరేగింపు జరిగింది. ప్ర. సో. పార్టీ ఆధ్వర్యాన జరిగినసభలో ముఖ్యమంత్రి పట్టంతాను పిళ్లై, డాక్టర్ రామమనోహర లోహియాగార్లు ప్రసంగించారు.

బొంబాయిలో

బొంబాయిలో మేదినోత్సవాన్ని కార్మికులు పెద్ద ఎత్తున జరిపారు. ఉదయం అనేకచోట్ల ఎర్రజెండా ప్రతిష్ఠాపన జరిగింది.

బొంబాయిలోని అన్ని మిల్లులు, దాదాపు అన్ని ఫ్యాక్టరీలు మేదినోత్సవంలో కార్మికులు పాల్గొనేందుకు వీలుగా నేడు మూసివేయబడ్డాయి.

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ యస్. సురాడ్‌కర్ ఉదయం జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు.

శాంతా క్రూజ్ విమానాశ్రయంలో సివిల్ ఏవియేషన్ డిపార్టుమెంటు ఉద్యోగులు సమావేశమై మే దినోత్సవానికి గెజెట్ ద్వారా పబ్లిక్ సెలవును ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఒక తీర్మానం చేశారు.

మే దినోత్సవాలకు పుదుచ్చేరిలో అడ్డంకి

పుదుచ్చేరి, మే 1

పుదుచ్చేరిలో నేటి ఉదయంనుంచి పోలీసులు సన్నీలు తగిలించిన తుపాకులు పట్టుకుని సైకిళ్ళపై తిరుగుతూ మే దినం ఉత్సవాలు జరగకుండా చేశారు.

నగరంలోని మూడు బట్టల మిల్లులు మే దినం కోసం మూసివేయబడ్డాయి. కాని ఇతర మిల్లులను, సంస్థలను తెరచివుంచాలని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది. బహిరంగసభకు అనుమతి కోరగా ప్రభుత్వం అసలు జవాబు పంపనేలేదు.

సంలీనతానుకూల కరపత్రాలను, సాహిత్యాన్ని ప్రచురించరాదని ఫ్రెంచి ఇండియా ప్రభుత్వం అన్ని ప్రెస్సులకు ఉత్తర్వులు పంపింది.

కర్నూలులో మేదినోత్సవాలు

కర్నూలు, మే 1

నేడిక్కడ మేదినోత్సవాలు మహావైభవంగా జరిగాయి. కర్నూలు మునిసిపల్ కార్మిక సంఘం, హోటలు పనివారి సంఘం, బీడీ కార్మికసంఘం తుంగభద్ర ఇండస్ట్రీస్ కార్మిక సంఘం మున్నగు అనేక కార్మికసంఘాల ఆధ్వర్యాన ఈ ఉత్సవాలు జరిగాయి.

సాయంత్రం కార్మికులు తమ తమ సంఘాల పతాకాలను చేతపట్టి, నినాదాలిస్తూ నగర వీధులలో ఊరేగారు. ఆ తర్వాత కొండారెడ్డి బురుజువద్ద బహిరంగసభ జరిగింది. సభకు స్థానిక కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నీలం రామచంద్రయ్యగారు అధ్యక్షత వహించారు.

తుంగభద్ర ఇండస్ట్రీస్ కార్మికుల తరఫున శ్రీదేవరాజు, బీడీకార్మికసంఘం తరఫున శ్రీ హఫీజ్, హోటలు పనివారి సంఘం తరఫున శ్రీ రామారావు, నగర ట్రేడ్ యూనియన్ నాయకుడు శ్రీ గఫూర్ మున్నగువారు మే దినప్రాముఖ్యాన్ని గురించి ప్రసంగించారు. తమ కోర్కెల సాఫల్యం కోసం కార్మికులంతా కలిసికట్టుగా వుండాలని ఉద్బోధించారు.

తుంగభద్ర ఇండస్ట్రీస్ కార్మికులు మొదటిసారిగా ఇతర కార్మికులతో చెట్టపట్టాలు కట్టి మే దినోత్సవాలలో పాల్గొనడం ఇటీ విశేషం. నగరంలోని హోటళ్లన్నిటినీ మధ్యాహ్నం రెండు గంటలనుంచీ మూసివేశారు.

తంతి తపాలా ఉద్యోగుల ఉత్సవాలు

కర్నూలు తంతి తపాలా ఉద్యోగులు కూడా నేడు మే దినోత్సవాలు జరిపారు. స్థానిక అడ్వకేటు శ్రీగిరిరావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ కె. సుబ్బయ్య, వి. ఆర్. కృష్ణస్వామి మున్నగువారు ఉపన్యసించారు. (వి. వి.)

కర్నూల్లో శంకుస్థాపనలు

కర్నూలు, మే 2

కర్నూల్లో శాసనసభ భవనానికి ఈనెల 5 వ తేదీన ముఖ్యమంత్రి శంకుస్థాపన చేస్తారు. అదే రోజున అతిథి గృహానికి మంత్రి విశ్వనాథంగారు శంకుస్థాపన చేస్తారు.

ఆరోజు సాయంత్రం సెక్రటేరియట్ గుమాస్తాల భవనాలకు సంజీవరెడ్డిగారు ప్రారంభోత్సవం చేస్తారు. 4 వ తేదీన పట్టాభిరామారావుగారు ఆంధ్ర ప్రభుత్వ ప్రెస్సుకు ప్రారంభోత్సవం చేస్తారు. (వి. వి)

పంచాయితీ బోర్డుల కాలపరిమితి

పొడిగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వు

కర్నూలు, మే 1

ఆంధ్రరాష్ట్రంలో పంచాయితీబోర్డు సభ్యుల సభ్యత్వాన్ని పెంచి ఎన్నికలు జరిగేవరకూ పొడిగిస్తూ ఆంధ్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. పంచాయితీబోర్డు సభ్యుల సభ్యత్వం ఈ మే 1వ తేదీతో అసలు అంతం అవుతుంది.

ఉభయ బెంగాల్ రాష్ట్రాలమధ్య ప్రయాణానుమతి సౌకర్యాలు సమకూర్చే విషయం ఉభయ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు త్వరలో సమావేశమవుతారు.

దేశముఖ్ దంపతుల ఆంధ్రదేశ పర్యటన

కర్నూలు, మే 2

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ ఆయన సతి శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ జూన్ ఆరవతారీఖులో ఆంధ్ర దేశమంతటా పర్యటిస్తారు. వారు జూన్ 5 నాటికి కర్నూలుకువచ్చి అక్కడ రెండురోజులుండి తర్వాత మద్రాసు వెళతారు. మద్రాసునుంచి జూన్ 23 న బయలుదేరి ఆంధ్రదేశంలోపర్యటిస్తారు. (వి.వి.)

అహ్మదాబాదుకు 15 మైళ్ళ దూరములో బర్‌బాది అనేచోట గుజరాతీ పేపరు మిల్లులో శనివారంనాడు పెద్ద అగ్నిప్రమాదం సంభవించింది. 2 లక్షల రూపాయిల నష్టం కలిగిందట.

దుర్గావిలాస్
మిలటరీ భోజనహోటల్
గవర్నరుపేట సెంటర్
విజయవాడ2

నగరంలో సినిమాలు
3—5—54.

శ్రీవిజయ టాకీస్
మాయా బజారు (తెలుగు)
రామిరెడ్డి, రాజేశ్వరరావు, శ్రీరంజని
2 ఆటలు

శేష్ మహల్
బహదూర్
శ్యామ, సురేష్ మూడు ఆటలు

శ్రీఈశ్వరమహల్
రాజేశ్వరి
శ్రీరంజని, రేలంగి, శ్రీరామమూర్తి
2 ఆటలు

శ్రీమారుతిసినిమా
జ్యోతి
జి. వరలక్ష్మి, సావిత్రి, శ్రీరామమూర్తి
రోజూ 3 ఆటలు

శ్రీదుర్గాకళామందిరం
చక్రపాణి
భానుమతి, నాగేశ్వరరావు
7 వ వారం 2 ఆటలు

శ్రీలక్ష్మీటాకీస్
బాలానందం
బూరెలమూడు, కొంటె కృష్ణయ్య,
రాజయోగం
2 వ వారం మూడు ఆటలు

శ్రీలీలామహల్
BABLA బాబ్లా
ప్రతిరోజూ 3 ఆటలు

గుంటూరు సినిమాలు

ప్రభాకర్ టాకీస్
తోడుదొంగలు
ఎన్. టి. రామారావు, గుమ్మడి,
3 వ వారం 2 ఆటలు

కృష్ణమహల్
బాలానందం
బూరెలమూడు, కొంటె కృష్ణయ్య,
రాజయోగం
2 వ వారం 3 ఆటలు

శ్రీలక్ష్మిపిక్చర్ పాలెస్
జ్యోతి
సావిత్రి, వి. వరలక్ష్మి, శ్రీరామమూర్తి
రోజూ 3 ఆటలు

పొగాకు మార్కెటింగు యార్డుల రద్దు: ఆంధ్ర ప్రభుత్వ నిర్ణయం

కర్నూలు, మే 1

గుంటూరు మార్కెటు కమిటీవారు గుంటూరు, మంగళగిరి, తాడికొండలలో నిర్వహిస్తున్న పొగాకు మార్కెటింగు యార్డులను రద్దుచేయడానికి ఆంధ్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడొక ప్రభుత్వ ప్రకటన వెలువడింది.

ఈ మూడు ప్రాంతాలకూ చుట్టుప్రక్కల 5 మైళ్ల దూరంలోఎక్కడైనా పొగాకు వ్యాపారం చేయాలంటే లైసెన్సులు ఉండాలనే పద్ధతినికూడా ఆంధ్ర ప్రభుత్వం వారు రద్దుచేయడానికి నిశ్చయించారు.

మార్కెటింగు యార్డులలో వేలం పద్ధతి పొగాకు ఉత్పత్తిదారులకు లాభకరంగా లేదనీ రైతులుచేసిన ఆందోళనను, విజ్ఞప్తులను చూసి ప్రభుత్వం ఈనిర్ణయానికి వచ్చింది. మార్కెటింగ్ యార్డులను రద్దుచేయడానికి కేంద్ర ప్రభుత్వం కూడా సుముఖంగానే వుంది.

రాష్ట్రంలో పొగాకు పండించే ప్రాంతాలన్నింటికీ వర్తింపజేస్తేనే కాని పొగాకు వేలం పద్ధతి లాభదాయకంగా వుండదని ఆంధ్రప్రభుత్వం అభిప్రాయం.

వర్జీనియాపొగాకుపండించే ప్రాంతాలన్నింటికి మార్కెటింగ్ యార్డులను విస్తృతపరచాలా అక్కరలేదా అనే సమస్య తేలేలోపున, ప్రయివేటు వర్తకులు కావలసిన లైసెన్సులు పొంది పొగాకు వ్యాపారం చేసుకోడానికి అనుమతించాలని ప్రభుత్వం నిశ్చయించింది.

అయితే ఏదైనా నూతన పద్ధతిని అమలు జరుపదలచుకొన్నవాడు అసలు పునాది అంటూ వుండడం కోసం గుంటూరు, మంగళగిరి, తాడికొండల్లో ప్రస్తుతం సాగుతున్న వేలం పద్ధతిని గుంటూరు మార్కెటింగు కమిటీవారు కొనసాగించవచ్చునని ఆంధ్ర ప్రభుత్వం అనుమతి యిచ్చింది.

పాక్-అమెరికన్ సైనిక సంధి

రాజ్యసభలో అనధికారతీర్మానంపై చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30

పాకిస్తాన్-అమెరికా సైనికసంధిపై శ్రీ హెచ్. సి. మదుర్ ప్రతిపాదించిన అనధికార తీర్మానంపై నేడు రాజ్యసభలో చర్చ జరిగింది.

శ్రీ మదుర్ తన తీర్మానంలో ఇలా కోరారు:

'పాకిస్తాన్‌కు అమెరికా సైనిక సహాయంచేయడానికి నిశ్చయించిన ఫలితంగా ఏర్పడిన పరిస్థితిని చర్చించి మన దేశం ఈ సందర్భంలో తీసుకోవలసిన చర్యలను సూచించడానికి ప్రభుత్వం వివిధ రాజకీయపార్టీల నాయకులతోనూ, ప్రముఖ స్వతంత్ర వ్యక్తులతోనూ ఒక కన్సల్టేషన్ జరపాలి."

ఈవేళ తీర్మానంపై జరిగిన చర్చలో పాల్గొన్న ఇద్దరు ప్రతిపక్ష సభ్యులు దేశమంతా అమెరికా పాక్ సైనిక సంధిని వ్యతిరేకిస్తూన్నారనీ ఈ సమస్యపై ప్రధాని నెహ్రూ అభిప్రాయంతో ప్రతిపక్షాలవారు పూర్తిగా ఏకీభవిస్తున్నారని తెలిపారు.

చర్చ ముగియకుండానే సభ వాయిదా పడింది. మరల అనధికార తీర్మానాలకు కేటాయించబడిన రోజున ఈ తీర్మానంపై చర్చ కొనసాగుతుంది.

"యుద్ధంకన్న శాంతి మంచిదన్న కారణం చేతనేకాదు మనం శాంతి కోరుతున్నది. యుద్ధమేవస్తే మనంకన్న కలలన్నీ తుడుచుకు పోతాయి. ఇతరుల కేటీలు, ద్వేషాలు మనం కొని తెచ్చుకోవడానికి అవసరం ఏమిటి? మనకున్న బాధలు చాలు. మరొకరివి కూడా నెత్తన వేసుకో నక్కర్లేదు."

శ్రీ నెహ్రూ మొదలయిన అయిదుగురు ఆగ్నేయాసియా దేశాల ప్రధాన మంత్రులూ కొలంబోనుంచి ఢిల్లీలో కాండీ వచ్చారు. బొంగిపారా నైదానంలో కాండీ మేయరు వారికి స్వాగతం ఇచ్చి సన్మానించాడు.

కాంగ్రెసు ఉపాధ్యక్షులు శ్రీ యస్. సురాడ్‌కర్ ఉదయం జరిగిన బహిరంగ సభలో ప్రసంగించారు.

శాంతా క్రూజ్ విమానాశ్రయంలో సివిల్ ఏవియేషన్ డిపార్టుమెంటు ఉద్యోగులు సమావేశమై మే దినోత్సవానికి గెజెట్ ద్వారా పబ్లిక్ సెలవును ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఒక తీర్మానం చేశారు.

మన బాధలు మనకు చాలు

యుద్ధానికి విముఖత చూపుతూ కాండీలో శ్రీ నెహ్రూ

కాండీ, మే 1

నేడు కాండీ (సింహళం) మేయరు ఇచ్చిన సన్మాన సభలో మాట్లాడుతూ ప్రపంచ శాంతి ఆవశ్యకతను గురించి, ఆసియా ప్రజల శాంతి వాంఛను గురించీ భారత ప్రధాని నెహ్రూ ఇల్లా చెప్పారు: